ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 18, ఫిబ్రవరి 2024 16 పేజీలు



## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు 112 గేటు సమీపంలో ఘటన

3 గంటల పాటు నిలిచిన రైళ్ల రాకపోకలు

2వ పేజీలో...

# సీతారామ లిఫ్ట్‌లో.. రూ.7500 కోట్లు వృథా

పాలమూరు-సీతమ్మసాగర్‌లకు రూ.36000 కోట్ల ఖర్చు

క్వాలిటీ కంట్రోల్ నిద్రపోయింది

కాగ్ నివేదికలతో వీధినపడ్డ అక్రమాలు

అప్పులపై వడ్డీలు పెరుగుతున్నా చుక్క నీరులేదు

ఉన్నతస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

అసెంబ్లీలో నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్

సాగునీటి కార్యకలాపాలపై శ్వేతపత్రం విడుదల

రాజీవ్-రుద్రంకోట రీ డిజైనింగ్‌ల పేరిట అవినీతి



ప్రభాతవార్త ప్రతినిధి-ఖమ్మం

శంఖులో పోస్తేగానీ తీర్థం కాదన్నట్లుగా.,సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ నిర్వాకాన్ని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డే అసెంబ్లీలో ఎండగట్టారు. శనివారం రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఆయన ఇందులోని అవినీతి అక్రమాలపై ధ్వజమెత్తడంతో.,కొన్నిరోజులుగా ప్రభాతవార్త అందిస్తున్న సీరియల్ కథనాలకు అధికారిక ధృవీకరణ దక్కినట్లయింది. గత ప్రభుత్వ హయాంలో అనేక ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల్లోని లొసుగులపై మంత్రి స్వేతపత్రాన్ని విడుదల చేస్తూ, ఉమ్మడి ఖమ్మం-మహబూబాబాద్ జిల్లాల్లోని సాగునీటి అవసరాలకోసం నిర్దేశించిన సీతమ్మసాగర్-సీతారామాలిఫ్ట్ పనుల అక్రమాలనూ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సమయంలో దుమ్ముగూడెం-రుద్రంకోట పాయింట్ల వద్ద గోదావరి నదినుంచి నీటిని డ్రా చేసేందుకు "రాజీవ్‌సాగర్-రుద్రంకోట ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్" పేరిట మెగా ప్రాజెక్ట్‌ల రూపకల్పన జరిగిన విషయాన్ని గుర్తు చేశారు ఉత్తమ్‌కుమార్. చాలావరకూ పనులు పూర్తయ్యాక ఇంతలో రాష్ట్ర విభజన జరిగిందని, ఆక్రమంలో అంతటి మంచి ప్రాజెక్ట్‌లను అబాలిష్ చేసిపారేశారని మంత్రి నొచ్చుకున్నారు. రీడిజైన్‌ల పేరుతో అస్తవ్యస్త ప్రణాళికలతో, ఆచరణ సాధ్యంకాని పథకాలు వేసి, ఇప్పటిదాకా రూ.7000కోట్ల ఖర్చు(మంత్రి తుమ్మల సమీక్షలో ఇంజనీర్లు రూ.7500 కోట్లుగా వివరించారు) చూపించేశారన్నారు.

2వ పేజీలో...

## 400 కేజీల గంజాయి పట్టివేత

కొత్తగూడెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

పోలీసుల అదుపులో ఎనిమిది మంది నిందితులు

ప్రైవేట్ ట్రావెల్స్‌పై దృష్టి సారిస్తాం

ప్రయాణీకులను చెక్ చేయకుండా ఎక్కించుకోవద్దు

గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు సహకరించండి : ఎస్పీ రోహిత్‌రాజు



16 లో..

## గిరి ప్రగతి కోసం.. చర్చ..!

2 లో..

-భద్రాద్రిలో నేడు ఐటిడిఏ పాలకమండలి సమావేశం

-ఈ సారి కాంగ్రెస్ సర్కార్ హయాంలో

-హాజరుకానున్న డిప్యూటీ సీఎం, పలువురు రాష్ట్ర మంత్రులు

-ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఆదివారం జరగనుంది. ఐటిడిఏ మీటింగ్ హాల్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఇప్పటికే పాలకమండలి సమావేశానికి సంబంధించి అధికారులు సమాలోచనలు జరిపి తగు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ పాలక మండలి సమావేశానికి తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తదితరులు హాజరవుతున్నారు. వీరితో పాటు ఖమ్మం జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు.



## 'గణితం'... ఇక ఈజీ సబ్జెక్ట్

కొత్తగూడెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

నిరుపేద విద్యార్థుల కోసం ప్రత్యేక మెటీరియల్

స్వయంగా రాసి ప్రచురించిన అధ్యాపకుడు

ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదివే విద్యార్థులకు మరింత సులభతరం

ప్రభుత్వ కాలేజీల విద్యార్థులకు ఉచితంగా అందజేత

పరీక్షల సమయంలో ఒత్తిడిని తగ్గించేందుకు ఎంతో ఉపయోగం

కలెక్టర్ చేతుల మీదుగా మెటీరియల్ ఆవిష్కరణ చేయించిన 'హరిబాబు'

అధ్యాపకుడిని అభినందించిన కలెక్టర్



8వ పేజీలో...

# సీతారామాలిఫ్ట్‌లో రూ.7500 కోట్లు వృధా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇంతవరకూ చుక్కసాగునీరు రాలేదని, ఇంతకన్నా దారుణం మరోటిఉండదని ఆయన అసెంబ్లీలో అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలోనే ఆయన మాట్లాడుతూ మరో ఆసక్తికర విషయాన్ని కూడా వెల్లడించారు. ఎత్తిపోతల విభాగాల్లో " పాలమూరు రంగారెడ్డి-సీతారామాలిఫ్ట్-సీతమ్మసాగర్ బ్యారేజ్ " కేవలం ఈ మూడింటికి గత సర్కార్ చూపించిన ఖర్చు ఏకంగా రూ.36000 కోట్లని ఇరిగేషన్ మంత్రి పేర్కొనడం ఆశ్చర్యకరం. ఈ 36వేల కోట్ల రూపాయల్లో గరిష్ఠంగా 60శాతం పాలమూరురంగారెడ్డి కి పోయినా, తత్తిమాదంతా కేవలం సీతమ్మసాగర్‌లిఫ్ట్‌కి-సీతమ్మసాగర్ లకి వెచ్చించి ఉండవచ్చు. ఎందుకంటే విడివిడిగా వివరాలను అసెంబ్లీలో ఆయన ప్రకటించలేదు. అందువల్ల ఎంతలేదన్నా మన ఉమ్మడి ఖమ్మం జిల్లాల పరిధిలో జరుగుతున్నట్లు కనిపిస్తున్న పనులకు రూ.16 వేల కోట్లకు పైగానే బిల్లులు డ్రా చేసి ఉండొచ్చనేది అంచనా. అయినా పైసాకి పనికిరాలేదనేది ఆయన ఆవేదన. మరి నిజమే కదా.,ఇన్నికోట్ల డబ్బుకి సరిపడ పనులే కనిపించడంలేదు. కాబట్టి మంత్రివర్యులు దీనిపై ఆందోళన చెందడంలో ఆశ్చర్యం లేదు. ఆయన మరో ప్రధానాంశాన్ని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాజెక్ట్‌ల్లో క్వాలిటీ కంట్రోల్ వారు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని, "కాగ్" తో పాటు తమ ప్రభుత్వం వచ్చిన తరువాత నియమించిన "విజిలెన్స్ అండ్‌ఎన్‌ఫోర్స్ మెంట్" ఈరెంటి విచారణలో ఆ విషయం స్పష్టమైందని ఉదహరించారు. 2014-2023 సంవత్సరాల మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ఒక్క ఇరిగేషన్ రంగంలోనే రూ.79వేల కోట్ల అప్పు చేయగా, దీనికి ఇప్పటిదాకా రూ.56వేల కోట్ల వడ్డీ కడుతున్నట్లు మంత్రి వెల్లడించారు.సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో ప్రస్తుతం నడుస్తున్న అనేక ప్యాకేజీల్లో ప్రభాతవార్త బృందం పర్యటించినప్పుడు ఈ లోపం బాగా కనపడింది. ఆ విషయాలను ఇప్పటికే పలుమార్లు వెల్లడించిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. ఓ సీనియర్ ఇంజనీర్ ఈ సందర్భంగా చెప్పిన అంశం గమనార్హం. సైట్ ఇంజనీర్లు తాము క్రమం తప్పకుండా సైట్‌విజిట్ చేస్తున్నట్లు "ఫోర్ట్‌నైట్ ప్రోగ్రస్ రిపోర్టులు-ఎఫ్‌పిఆర్) ఉన్నతాధికారులకు రెగ్యులర్‌గా సమర్పిస్తున్నారేమో వరిపై చేయండని సలహా ఇచ్చారాయన. ఇలాంటివెన్నో లోపభూయిష్ట విధానాలు ఈ మెగా ప్రాజెక్ట్‌లో అడుగడుగునా గోచరిస్తున్నాయి. దీన్ని కాసేపు పక్కనపెట్టి మళ్ళీ అసెంబ్లీకి వద్దాం. మంత్రి ఉత్తమ్‌కుమార్ తన ప్రసంగాన్ని ముగిస్తూ ఇలా అన్నారు. ఇప్పటిదాకా జరిగిన ప్రగతిని అధ్యయనం చేసి, అక్రమాలను నిర్ధారించి, తదుపరి చర్యలు ఏం తీసుకోవాలో ఆలోచిస్తామని, దీనికోసం సమగ్ర విచారణ జరిపిస్తామని తన ఈ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లో పరోక్షంగా సూచించారు.

ఐతే ఇక్కడొక ట్విస్ట్ కనపడింది. కెసిఆర్ సర్కార్‌లోని సమస్త అవలక్షణాలను అధ్యయనం చేసి, పూర్వాపరాలను సమీక్షించి, ఇప్పటిదాకా ఖర్చు ఎంతయింది, ఇంకా ఎంత డబ్బుకావాలి, ఆ డబ్బు పెడితే వచ్చే ప్రయోజనాల శాతమెంత, అనే శాస్త్రీయ అంచనాలతో తదుపరి పెండింగ్ ప్రాజెక్ట్‌లను ముందుకు తీసుకువెళతామని మంత్రి ప్రతీ ప్రాజెక్ట్‌నీ పేరుపేరునా ఉదహరించారు. మరి కారణమేమో తెలియదు గానీ.,సీతారామాలిఫ్ట్-సీతమ్మసాగర్ ల పేర్లను అసెంబ్లీలో ప్రస్తావించలేదు. మరచిపోయారా.,లేక ఇందులో ఏదైనా అంతరార్ధమున్నదా అనే అనుమానం పట్టిపీడిస్తున్నది. ఏమో ఉన్నా ఉండొచ్చు. భవిష్యత్తులో తేలుతుంది. ఎందుకంటే ఈ ఎత్తిపోతల్లో డిజైనింగ్ లోపమున్నదని నొక్కిమరీ చెప్పారు. వాటికి సంబంధించిన సమగ్ర వివరాలను ప్రభాతవార్త ఎప్పటికప్పుడు ప్రజలముందుంచుతుంది.

# గిరి ప్రగతి కోసం చర్చ ...!

**(మొదటి పేజీ తరువాయి..)**

**-20 నెలల అనంతరం :**

గత ఐటిడిఏ పాలకమండలి సమావేశం 8.7.2022న నాటి తెరాస ప్రభుత్వ హయాంలో జరిగింది. ఆనాడు ఐటిడిఏ పీవోగా గౌతమ్‌పోట్రూ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఈ సారి భద్రాచలం ఐటిడిఏ పాలకమండలి సమావేశంకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం జరగాల్సి ఉన్నప్పటికి, ఎట్టకేలకు 20 నెలల అనంతరం ఐటిడిఏ పాలకమండలి సమావేశం జరగనున్న నేపథ్యంలో పలు అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. గిరిజన ప్రగతికి సంబంధించిన ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పోడు భూములు తదితర వాటిపై ప్రధాన చర్చ జరగనుంది. ఐటిడిఏకు సంబంధించి గత ఖర్చులను ఆమోదించడంతో పాటు అభివృద్ధికి సంబంధించిన నూతన బడ్జెట్‌ను కూడా ఈ పాలకమండలి సమావేశం ఆమోదిస్తారు. గత 10 సంవత్సరాల తెరాస ప్రభుత్వ హయాంలోనే ఐటిడిఏ పాలకమండలి సమావేశాలు జరిగాయి. అయితే ఈ సారి జరగబోయే పాలకమండలి సమావేశం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరగనుంది. 29 మండలాల పరిధిలో విస్తరించి ఉన్న భద్రాచలం ఐటిడిఏ పరిధిలో ఎక్కువ భాగం కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఈ సారి గెలిచి ఉన్నారు. వారంతా తొలిసారిగా ఐటిడిఏ పాలక మండలి సమావేశానికి హాజరవుతున్నారు. ఆయా ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ పాలకమండలి సమావేశం దృష్టికి వారు తేనున్నారు. గిరిజన ఆవాస ప్రాంతాల్లో ఇంకా విద్య, వైద్యం, రహదారులు, విద్యుత్ సమస్యలు గిరిజనులను వెంటాడుతూనే ఉన్నాయి. తాగునీరు, సాగునీరు సమస్యలు ఉన్నాయి. పూర్తిస్థాయిలో గిరిజనులకు పోడు భూములకు పట్టాలు అందలేదు. ఫారెస్టు ఇబ్బందులను గిరిజనులు ఎదుర్కొంటూనే ఉన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై వాడి వేడిగానే చర్చ జరిగే అవకాశం ఉంది.

**-ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు**

ఐటిడిఏ పాలకమండలి సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ పర్యవేక్షించారు. వివిధ శాఖల యూనిట్ అధికారులతో రివ్యూ సమావేశం జరిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సారి ఐటిడిఏ సమావేశపు హాల్లోనే పాలకమండలి సమావేశం జరిపేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. గతసారి నిర్వహించిన పాలకమండలి సమావేశాన్ని గిరిజన భవన్‌లో జరిపారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక హెలీకాప్టర్‌లో ఈ సమావేశానికి హాజరవునుండగా, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రహదారి మార్గంలో ప్రయాణించి పాలకమండలి సమావేశానికి హాజరు కానున్నారు.

# కుంభమేళ జాతరకు నేటి నుంచి ప్రత్యేక బస్సులు

## -ఆర్‌టీసీ హన్మకొండ డిపో మేనేజర్ భూక్య ధరంసింగ్

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

తెలంగాణలోని కుంభమేలా మేడారం సమ్మక్క సార లమ్మ జాతరకు ఆదివారం నుంచి వరంగల్‌లో ప్రత్యేక బస్సులు నడపడం జరుగు తుందని ఆర్‌టీసీ హన్మకొండ డిపో మేనేజర్ భూక్య ధరంసింగ్ తెలిపారు. వరంగల్ రైల్వే స్టేషన్ ఎదురుగాఉన్న న్యూబస్ షెల్టర్ నుంచి ప్రత్యేక బస్సులు క్యూలైన్లకు సైతం నీడ ఉండే లా చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సీసీకెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**-ప్రయాణీకులకు అందుబాటులో 430బస్సులు..:**

వరంగల్‌లోని బస్‌షెల్టర్ నుంచి 430 బస్సులను భక్తులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈనెల 18నుంచి 25వరకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా బస్సులను నడపడం జరుగుతుందని, రాష్ట్రానికి సంబంధించిన మహిళలకు తమ ఒరిజనల్ ఆధార్, ఆయా గుర్తింపు కార్డులతో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. మగ వారికి టికెట్ ధర రూ.250, 11 సంవత్స రాల లోపు బాలురకు 140గా నిర్ణయించినట్లు తెలిపారు. వరంగల్‌లోని మేడారం తాత్కాలిక బస్‌పాయింట్ నుంచి సుమారు రెండులక్షల మంది భక్తులను మేడారంకు తరలించడానికి ఏర్పాట్లు చేసినట్లు డీఎం వివరించారు.



**-నగరంలో ఉచిత బస్సులు..:**

తిరుగు ప్రయాణంలో భక్తులను వారివారిగమ్యస్థానాలకు చేర్చడానికి హన్మకొండ, వరంగల్,కాజీపేట ప్రాంతాలకు ఉచిత బస్సులను నడపనున్నట్లు డీఎం తెలిపారు. ములుగురోడ్డు పాయింట్ నుంచి వరంగల్ రైల్వేస్టేషన్, హన్మకొండ బస్టాండ్, కాజిపేట రైల్వేస్టేషన్‌ల వరకు ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా ఉచిత బస్సులను నడపడం జరుగుతుందన్నారు.

**-ప్రజలకు అందుబాటులో అన్నిశాఖల అధికారులు..:**

ప్రజలకు అందుబాటులో పోలీస్‌శాఖ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్, విద్యుత్, రైల్వే, కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపకశాఖల అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల సహ కారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని డీఎం ధరంసింగ్ కోరారు.

# పట్టాలు తప్పిన గూడ్స్‌రైలు

**చింతకాని, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

ఖమ్మం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పిన ఘటన ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు 112 గేటు సమీపంలో శనివారం ఉదయం జరిగింది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం నుంచి విజయవాడకు గూడ్స్ రైలు ఉదయం 9 గంటలకు వెళ్లుతుండగా ప్రమాదానికి గురైంది. 112 గేటు సమీపంలోకి రాగానే పెద్ద శబ్దం రావడంతో లోకోపైలట్ రైలును నిలిపేశారు. రెండు భోగీలు పూర్తిగా పట్టాల నుంచి తప్పిపోవడంతో పెద్దగా శబ్దాలు వచ్చాయి. పట్టాలు తప్పిన క్రమంలో డబ్బాకు డబ్బాకుడ మధ్యలో ఉన్న వీల్స్ పూర్తిగా విరిగిపోయాయి. దీంతో ఖమ్మం నుంచి విజయవాడ వెళ్లే రైళ్లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రైళ్ల రాకపోకలతో పాటు నాగులవంచ, పాతర్లపాడు, రామాపురం పరిసర ప్రాంత ప్రజలు కూడా 113 గేటు నుంచి వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోయాయి. అప్రమత్తమైన రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు.

# తూర్పులో ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం సందర్భంగా వరంగల్ నగరంలో శనివారం 18, 27వ డివిజన్ల కార్పొరేటర్లు చింతాకుల అనిల్, వస్కుల బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. లేబర్ కాలనీ జంక్షన్‌లో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కార్పొరేటర్ చింతాకుల అనిల్‌తో కలిసి ప్రభుత్వం ఆయుర్వేదిక్ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జడ్ ఆర్సీ చింతాకుల సునీల్, డివిజన్ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాజీపేటలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

*కాజీపేట, ప్రభాతవార్త :*

కాజీపేట చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, కార్పొరేటర్ ఎలికంటి రాములు, పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

మహానగర పాలక సంస్థ హెడ్ ఆఫీస్ చాంబర్‌లో శనివారం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లం రాజేష్ తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘం ఐఎన్‌టీయుసీ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్, గ్రేటర్ సంఘం అధ్యక్షులు పాశం రవియాదవ్, ఏకు సుధాకర్, సత్యం, కె.గణేష్, మార్త సమ్మయ్య, పెర్ల ధర్మారావు, పల్లకొండా యుగంధర్, కె.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో కేసిఆర్ జన్మదిన వేడుకలు

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు జరుపుకున్నారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయం వద్ద రవిచంద్ర యువసేన ఆధ్వర్యంలో కేసిఆర్ జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి కేసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. బీఆర్ఎస్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదర్‌రావు నేతృత్వంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలోని మధిర,



వైరా, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల పరిధిలో కూడా ఆయా నియోజకవర్గాల నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. ఖమ్మం జిల్లా కార్యలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదర్‌రావు మాట్లాడుతూ .. కేసిఆర్ తెలంగాణను సాధించిన నాయకుడని, తెలంగాణ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన గొప్ప పాలకుడు అని కొనియాడారు. కేసిఆర్ ద్వారానే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసిఆర్ మంచి విజనరీ ఉన్న నాయకుడని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, మాజీ డీసీసబీ చైర్మన్ కూరాకుల నాగభూషణరావు, ఖమ్మం రూరల్ మండలం బీఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, షౌకత్ అలీ సుబ్బారావు, మేకల కనకారావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. దుమ్ముగూడెం, లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి 1 ఆశ్రమ గిరిజన పాఠశాలలో ఈ పోటీలను నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ రితీఫ్‌ఠాగూర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ అధికారి సీ.ప్రీత, డీఎస్పీ కే.ఎం.రేవతి అర్జునన్ తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో గిరిజన ఆశ్రమ పాఠశాల కే.రేగుబల్లి 1ఏ, గౌరవరం ఆశ్రమ పాఠశాల మంగువాయిబాడువా ఆశ్రమ పాఠశాల, ఏకలవ్య పాఠశాల దుమ్ముగూడెంకు



చెందిన విద్యార్థినిలు పాల్గొన్నారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థినిలను సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ అధికారులు, దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్ పరిచయం చేసుకుని టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆకాంక్షించారు. మొదటి రోజు జరిగిన వాలీబాల్ టోర్నమెంట్‌లో కే.రేగుబల్లి, మంగువాయిబాడువా ఆశ్రమ పాఠశాలలకు చెందిన టీంలు ఫైనల్‌కు చేరుకున్నాయి. సోమవారం ఈ నెల 19వ తేదీన ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు సీఆర్‌పీఎఫ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బీ.నాగమణి, పలువురు సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ సిబ్బంది, దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలో అక్రమంగా గోదావరి నుండి ఇసుకను తరలిస్తున్న ఇసుకాసురులకు దుమ్ముగూడెం రెవెన్యూ సిబ్బంది అడ్డుకట్ట వేశారు. గత కొన్ని రోజులుగా లక్ష్మీనగరం గ్రామశివారు నుండి గోదావరి నదికి



అక్రమ ర్యాంపును వేసి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారంతో రెవెన్యూ అధికారులు రెండు రోజుల క్రితం అక్రమ ర్యాంపును తొలగించారు. కాగా మళ్ళీ ఇసుకాసురులు అక్రమ రవాణాకు



ర్యాంపును నిర్మించినట్లు సమాచారంతో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ ఆదేశాలతో ర్యాంపుపై కందకాలు తవ్వారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ సైతం నమోదు చేస్తామని తహసిల్దార్ హెచ్చరించారు.

### -ఇసుక లారీల రవాణాపై తనిఖీ

దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక, లక్ష్మీనగరం గ్రామాల్లో భద్రాచలం, చర్ల ప్రధాన రహదారిపై చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి రెవెన్యూ సిబ్బంది ఇసుక లారీలను తనిఖీలు చేపట్టారు. చర్ల, వెంకటాపురం ఇసుక ర్యాంపుల నుండి భద్రాచలం వైపు వెళ్తున్న ఇసుక లారీలను ఆపి



రెవెన్యూ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఆర్‌ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, పలువురు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటో స్టాండ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

## -ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

పట్టణంలో ఉన్న 15 ఆటో యూనియన్‌ల నాయకులతో శనివారం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ .. ప్రతి ఒక్క ఆటో స్టాండ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో డ్రైవర్‌లు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధలను పాటించాలని అన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధలనపై ఆటో డ్రైవర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిచి ఇతరులకు అంతరాయం కలిగించ వద్దన్నారు. ప్రతి ఒక్క రూ సత్ప్రవర్తన కలిగి ప్రజల తో కలుపుగోలుగా వ్యవహ రించాలన్నారు. లైసెన్స్‌లు లేకుండా ఆటోలు నడిపితే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సైలు, సిబ్బంది, ఆటో డ్రైవర్‌లు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## పిడిఎస్ బియ్యం పట్టివేత

*దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం సమీపం నుండి యానం కు తరలి వెళుతున్న అక్రమ రేషన్ బియ్యం 190క్వింటాళ్ళను టాస్క్‌ఫోర్సు పోలీస్ బృందం శనివారం పట్టుకోవడం జరిగింది. మండలపరిదిలోని ముస్టి బండ సమీపంలో ఉన్న దాబా హోటల్ వద్ద జరిగిన తనిఖీల్లో సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. లారీలో తరలి వెళుతున్న అక్రమ బియాన్ని ఎల్.బి.నగర్ కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కాగా డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. పట్టుకున్న లారితో సహా ఎస్ సాయికిషోర్ రెడ్డికి అప్పగించారు. ఈ ఘటనలో టాస్క్‌ఫోర్స్ సిఐ సత్యనారాయణ,ఎస్ .ఐ జలకం ప్రవీణ్ కుమార్, రాజ్‌కుమార్ లు ఉన్నారు.

## యువతిపై గుర్తు తెలియని దుండగులు దాడి

*కల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామపంచాయతీ నందు చింతకాయల ఉష (17) అనే యువతి క్రొత్త నిబంధన సంఘం చర్చి నందు నిద్రపోతుండగా అనుమానాస్పదంగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు యువతి నోట్లో గుడ్డలు పెట్టి, పొట్టపైన చేతులతో బ్లేడుతో దాడి చేసి గాయపరిచారు. బాధితురాలు కేకలు వేయడంతో పరారైనట్లు తెలిపింది. వచ్చిన వ్యక్తులు పొడవైన జుట్టుతో, నలుపు రంగు కలిగి ఎత్తుగా ఉన్నట్లు బాధితురాలు పేర్కొంది.

## అక్రమ ఇసుక రవాణను అడ్డుకునేందుకు ప్రత్యేక చెక్‌పోస్టులు





*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17 :*

అక్రమ ఇసుక రవాణ అడ్డుకునేందుకు మణుగూరు మండల కేంద్రంలో రెండు చెక్ పోస్టులు రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసినట్లు ఆయా శాఖ అధికారులు తెలిపారు. మండలంలోని రామానుజవరం గ్రామం వద్ద, మణుగూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్‌లో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి తనికీలు నిర్వహిస్తున్నారు. ప్రతి చెక్ పోస్టులో ఒక రెవెన్యూ, ఒక పోలీసు అధికారిని పెట్టి నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఈ చెక్ పోస్టు ఏర్పాటు చేసిన తొలి రోజునే అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఆర్ఐ బి.లీలావతి తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణ అడ్డుకునేందుకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ చెక్‌పోస్టులో ప్రతి రోజు తనిఖీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

*సత్తుపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:*



సత్తుపల్లిలో పని చేస్తున్న సింగరేణి ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శనివారం సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆదేశానుసారం జేవీఆర్ ఓసి పివో ఎస్. వెంకటాచారి ఆధ్వర్యంలో సత్తుపల్లి డిస్పెన్సరీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి కొత్తగూడెం సింగరేణి ఏరియా మెయిన్ హాస్పిటల్ నుండి దంత వైద్య నిపుణులు డాక్టర్ అక్షయ్ కమార్,చర్మ వ్యాధి నిపుణులు డా. శ్రీకాంత్, స్థానిక డిస్పెన్సరీ వైద్యాధికారి డా. నర్సింహారావుల ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారి దేవదాస్, సింగరేణి కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.




## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని



భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## తేగల సూర్యం భౌతికకాయానికి నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు దేగల సూర్యం (90) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని భౌతికకాయాన్ని సీపీఐ నాయకులు దుమ్ముగూడెం డీసీసీబీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. సీపీఐ సీనియర్ నాయకులు రావులపల్లి నాగభూషణం నాయకత్వంలో మృతుడు దేగల సూర్యం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారని, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేశారని, తుది శ్వాస వరకు సీపీఐ పార్టీలోనే ఉంటూ పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను క్రమశిక్షణతో నెరవేర్చారని ఆయన కొనియాడారు. సీపీఐ నాయకులు అమరవాది శంకర్, తాటిపూడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఎన్నో త్యాగాలకు పూనుకొని తెలంగాణను సాధించిన నాయకుడు కేసిఆర్ అని, దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత కేసిఆర్‌కే చెందుతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, నాయకులు మట్టా వెంకటేశ్వరరావు, సోడె తిరుపతిరావు, సోడె జ్యోతి, కారం జయ, భూక్యా చందు, దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, జిలకర్ర గంగరాజు, జుంజూరి జైసింహ, నోముల రామిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టులను తనిఖీ చేసిన రెవెన్యూ అధికారులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజరలోని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన రెవెన్యూ డిపార్టుమెంట్ చెక్‌పోస్టులను ఆర్డీవో మంగీలాల్ రెవెన్యూ డీటీరాం నరేష్, ఆరైలో ముత్తయ్య, నరసింహారావు, వారి సిబ్బంది పాల్గొన్నారు.



## కేసిఆర్ జన్మదినం సందర్భంగా పండ్లు,రొట్టెలు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు, రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకోజు సునీల్‌కుమార్ మాట్లాడుతూ .. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల నెరవేర్చిన వ్యక్తి కేసిఆర్‌ని ప్రజలందరి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని, పదేళ్ళ టీఆర్ఎస్ కాలంలో వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి కేసిఆర్ కిట్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కేసిఆర్ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోద్‌కుమార్, మండల పార్టీ నాయకుడు కోలారాజు లంకపల్లి విశ్వనాథ్, చాట్ల రవి, మహిళా విభాగం నాయకురాలు సీతామహాలక్ష్మి, సీనియర్ నాయకులు కొండముక్కల సాయిబాబు, బత్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ, యువజన నాయకులు మురాల దానియేల ప్రదీప్, కొలిపాక శివ, మల్లెల లోకేష్, బద్ది బాబి, ప్రదీప్, పితాని భానుప్రసాద్, కార్మిక విభాగం నాయకులు చిట్టిమల్ల అనిల్‌కుమార్, జైలో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో ఈవోను మర్యాద పూర్వకంగా కలిసిన పట్టణ వాసులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా రమాదేవి మళ్ళీ బాధ్యతలు స్వీకరించడం పట్ల పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వాసులు ఆకోజు సునీల్‌కుమార్, భీమవరపు వెంకట్‌రెడ్డి, కోలా రాజు, లంకపల్లి విశ్వనాథ్, మల్లెల లోకేష్, బద్ది బాబి, కొల్లిపాక శివ, వింజం నాగసాయి, బత్తుల నరసింహులు, మహమ్మద్‌గఫూర్ ఉన్నారు.

## యువత చెడు అలవాట్లకు బానిస కావద్దు

చర్ల, ప్రభాతవార్త :

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు మైనర్ బాలలకు బైక్‌లు ఇవ్వవద్దని సీఐ అలం రాజువర్మ సూచించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్ధరాత్రి సమయంలో బయటకు వచ్చి విచ్చల విడిగి తిరిగే ఆకతాయిల పట్ల ప్రత్యేక డ్రైవ్ చేస్తామని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వివిధ పత్రికల్లో పనిచేసే విలేకర్లు గుర్తింపు కార్డ్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సైలు టీవీఆర్, సూరి, నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

## రాష్ట్ర సైన్స్‌ఫైర్‌కు త్రివేణి విద్యార్థులు ఎంపిక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం త్రివేణి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పారెల్లి భవ్యశ్రీ, 7వ తరగతి చదువుతున్న ఎస్.నిఖిల్‌సాయి రాష్ట్ర సైన్స్ ఫైర్‌కు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మంజుల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ .. త్రివేణి విద్యార్థులు ఈ విధంగా ఈ విద్యాసంవత్సరంలో ఎన్నో జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పోటీలు ఎన్నికై ప్రథమ స్థానం సంపాదించుకున్నారని అభినందించారు. అదేవిధంగా మిగిలిన విద్యార్థులు కూడా ఈ విద్యార్థులను స్ఫూర్తిదాయకంగా తీసుకుని పాఠశాలలో జరిగే పోటీలలో కూడా మంచి ప్రతిభను కనపరచాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న భవ్యశ్రీ చదువుతో పాటు అన్ని పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తుందని కొనియాడారు. భవిష్యత్తులో భవ్యశ్రీ మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపల్ విమలాదేవి, అకాడమిక్ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్‌రెడ్డి, విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా ఈ ఇన్స్‌ఫైర్ గైడ్ టీచర్‌గా విద్యార్థులను ఈ స్థాయిలోకి తీసుకువచ్చిన సైన్స్ టీచర్ ఎస్.నాగలక్ష్మిను అభినందించారు.

## కొత్తపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొత్తపల్లి గ్రామంలో డా.సాయివర్ధన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును నిర్వహించారు. హెల్త్ క్యాంపు నందు సాధారణ జ్వరాలకు మందులు ఇవ్వడం జరిగింది. జ్వరం ఉన్నటువంటి వారికి రక్తనమూనాలను సేకరించారు. హెల్త్ సిబ్బంది ఇంటింటికి తిరిగి కంటైనర్‌ను పరిశీలించారు. జ్వరం ఉన్నటువంటి వారిని గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి హెల్త్ క్యాంపునకు పంపించారు. క్యాంపు నందు వచ్చినటువంటి ప్రజలకు డా.సాయివర్ధన్, హెల్త్ ఆరోగ్య సూచనలు ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు, అందరూ కట్టుకోవాలని సూచించారు. నీటి నిల్వలను మూడు రోజులకు ఒకసారి శుభ్రపరుచుకోవాలని సూచించారు. హెల్త్ సిబ్బంది ఇంటింటికి తిరిగి లార్వా ఉన్నటువంటి డ్రమ్ములలో నీటిని తొలగించారు. కూలర్లలో ఉన్నటువంటి నీటిని తరుచూ మారుస్తూ ఉండాలని,గుమ్మాలకు కిటికీలకు మెస్సులను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.సాయివర్ధన్, హెల్త్‌సూపర్‌వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష, సబ్ సెంటర్ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



## ఛత్తీస్‌ఘడ్‌లో ఎదురుకాల్పులు

### -కిట్‌బ్యాగులు, తుపాకీలు, డిటోనేటర్లు స్వాధీనం

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ బీజాపూర్ సరిహద్దు ప్రాంతంలో దోడి తుమ్నార్ గంపూర్ ప్రాంతంలో దర్భా డివిజన్, వెస్ట్ బస్తర్ డివిజన్‌కు చెందిన మావోయిస్టులు సమావేశం అయ్యారని విశ్వసనీయ సమాచారం మేరకు దంతెవాడ నుండి భద్రతా బలగాలు పెట్రోలింగ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ సెర్చ్ ఆపరేషన్‌కు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రాహూల్ ఉయికే నేతృత్వం వహించారు. పోలీసుల రాకను గమనించిన మావోయిస్టులు తమ అక్రమ ఆటోమెటిక్ ఆయుధాలతో భద్రత బలగాలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. భద్రత బలగాలు కూడా వెంటనే ఎదురుదాడికి దిగారు. భద్రత బలగాల సమర్ధవ్యూహాత్మక చర్య కారణంగా నక్సలైట్లు అడవులు, కొండల్లో తలదాచుకుని అక్కడి నుండి పారిపోయారు. తరువాత చుట్టుపక్కల ప్రాంతాల్లో భద్రత బలగాలు ముమ్మరంగా సోదాలు నిర్వహించగా రెండు లోడెడ్ తుపాకులు, ఒక క్లామర్ బాంబు, 2 బీజీఎల్ సెల్‌లు, 3 టిఫిన్ బాంబులు, ఎలక్ట్రిక్ వైర్ డిటోనేటర్, ఇతర పేలుడు పదార్ధాలతో పాటు నక్సల్ యూనిఫారాలు పత్రాలు, ఇతర రోజువారీ ఉపయోగకరమైన వస్తువులు ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు.

## ఊట్కూరులో గుర్తు తెలియని దుండగులు చోరీ

కామేపల్లి,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి నగదు, బంగారంను అపహరించుకుపోయిన సంఘటన కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు... హెడ్ కానిస్టేబుల్ జడల రవి కథనం మేరకు ఇలా ఉన్నాయి.... ఈర్ల వెంకటయ్య ఇల్లందుకు తాపీ పని నిమిత్తం వెళ్ళగా అతని భార్య కూడా కూలీ పనులకు వెళ్ళింది. ఆమె తిరిగి ఇంటికి సాయంత్రం వచ్చి చూడగా గుర్తు తెలియని దుండగులు ఇంట్లో చోరీకి పాల్పడి రూ. 17వేలు నగదు, బంగారపు పుస్తెను దొంగలించారు. దొంగిలించిన వాటి విలువ రూ. 20వేలు ఉంటుందని తెలిపారు. చోరీ వివరాల పేర్కొంటూ ఈర్ల వెంకటయ్య శనివారం స్ధానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై పి ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జడల రవి తెలిపారు.

## ఎస్ఐ మధుబాబును కలిసిన టిడిపి నాయకులు



బోనకల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త


నూతనంగా వచ్చిన ఎస్ఐ మధుబాబును శనివారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భనరదతలు కాపాడడంలో మండలాభివీద్ధికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఎస్ఐని క లిసిన వారిలో తెలుగు దేశం నాయకులు మండలాధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, మండల కార్యదర్వి మరీదు బరకయ్య, రైతు సంఘం అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ, జిల్లా కార్యనిర్వహ కార్యదర్శి సాదినేని హనుమంతరావు, మండల నాయకులు తూము పురుషోత్తం, పారా వెంకటేశ్వరరావు, రావూరి మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుత్తేదారుల వద్ద నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వాయిదా

### -జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మొబైల్ హస్పిటల్‌కు వైద్య పరికరాలు సరఫరా చేయుటకు ఆసక్తి, అనుభవం కలిగిన సంస్థల నుండి ధరఖాస్తులు స్వీకరణకు సంబంధించిన టెండర్ ప్రక్రియ అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి చర్ల మండలంలో మొబైల్ హస్పిటల్‌కు వైద్య పరికరాలు సరఫరా చేయడానికి మరలా తేదీని ప్రకటిస్తామని, కావున ధరఖాస్తు దారులు ఇట్టి విషయాన్ని గమనించి మరలా తేదీ ప్రకటించి తరువాత ధరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.




## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



చింతకాని, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ పుట్టిన రోజు వేడుకలు చింతకాని టిఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన వ్యక్తి కేసిఆర్ అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, నాయకులు మంకిన రమేష్, బొడ్డు వెంకట రాములు, గడ్డం శ్రీను, గురజాల హనుమంతరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, వేముల నర్సయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



బోనకల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలోని రైతు వేదిక ఆవరణలో ప్రజా ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి ఉత్సవాలు బోగ్ బండార్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ పాల్గొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం వారు చూపించిన మార్గం ఆదర్శనీయమని, సేవాలాల్ జయంతి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించడం హర్షనీయమన్నారు. బంజారా హిల్స్‌లో బంజారా భవన్, ట్యాంక్‌బండ్‌పై సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టంచాలని, గిరిజన సమస్యల పరిష్కారానికి స్పెషల్ లోకాయుక్త కోర్టును ఏర్పాటు చేయాలన్నారు. రిజర్వేషన్లు పక్బం దీగా అమలు చేయాలని, గిరిజన ఆచార వ్యవహారాలను, సాంప్రదాయాలను కట్టుబాట్లను కాపాడే విధంగా ప్రణాళికలు చేయాలని, గిరిజన ఆలయాల్లో దూపదీప నైవేద్య సౌకర్యాన్ని పెంచాలని, ఐక్యతతో గిరిజన సమాజం మరింత అభ్యున్నతి సాధించాలని కోరారు.

## శాంతి నిలయంలో అన్నదానం



బోనకల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర తచంద్రశేఖర్‌రావు 70వ పుట్టిన రోజు సందర్భంగా శాంతి నిలయంలో శనివారం జడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నదానం నిర్వహించారు. మానసిక బాలికల సమక్షంలో కేక్‌కట్ చేసి పిల్లలకు తినిపించారు. ా కమల్‌రాజు మాట్లాడుతూ కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కృషి చేశారని, రాష్ట్రాన్ని సాధించడంతో పాటు రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర సాధకుడు కేసిఆర్ ఆయురారోగ్యాలతో జీవించాలని కమల్ రాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మల్లిఖార్జునరావు, పిఏ నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి బానోతు కొండ, వేమూరి ప్రసాద్, పారా ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, కాకాని శ్రీను, తన్నీరు పుల్లారావు, ఇటికల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కృషిచేయాలి

పాలకుర్తి, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :

పాలకురినత మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాస్ హరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్ మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ, ఎంపీ, సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతీ యూత్ కాంగ్రెస్ నాయకుడు గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీకి ఓట్లువేసే విధంగా కృషిచేయాలని, కష్టపడ్డ ప్రతీ యూత్ కాంగ్రెస్‌నాయకునికి అన్నివిధాలుగా కాంగ్రెస్‌పార్టీ



అండగా ఉంటుందన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఓట్లను కూడా కాంగ్రెస్‌పార్టీకి వేసే విధంగా కృషిచేయాలని కోరారు. అదేవిధంగా హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఆడబిడ్డలందరికి పట్టుచీరలు పంపిణీ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్, ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, మండల యువజన ఉపాధ్యక్షులు రాజు, జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలగంకుమార్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టీసెల్ అధ్యక్షులు లావుడ్య భాస్కర్ నాయక్, బీసీసెల్ అధ్యక్షులు బైకాని ఐలేష్‌యాదవ్, పట్టణ యువజన అధ్యక్షులు కత్తుల నరేష్, కమ్మగాని మహేష్, రాజు, బాబు, అశోక్, రవి కిరణ్, నరేష్, నాగరాజు, మధు, కుమార్, అనిల్, నాగన్న పాల్గొన్నారు.

## మండలస్థాయి సైన్స్ ప్రతిభ పరీక్షలు

తరిగొప్పుల, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలస్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలు శనివారం ప్రధానోపాధ్యాయుడు వాంకర్ రాంచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రాంచందర్ మాట్లాడుతూ సైన్స్ అనేది విద్యార్థుల్లో ప్రావీణ్యత పెంచుటకు, ఆసక్తి కలిగించడానికి, శాస్త్రీయ ధృక్పథానికి, బావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఉపయోగం అన్నారు. నిత్య జీవితంలో మానవులకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, వాటిని సైన్స్ పద్ధతిలో పరిష్కరించినప్పుడే ప్రగతి సాధ్యమని విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని వివరించారు.



సైన్స్ పరీక్షల్లో కస్తూర్బా తరిగొప్పుల పాఠశాల 9వ తరగతికి చెందిన లెంకపోతుల తనూష ప్రథమస్థానం, 8వ తరగతికి చెందిన నకీర్త నిహారిక ద్వితీయస్థానం పొందారు. ఈ ఇద్దరు విద్యార్థులు 20న జరిగే జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌కు హాజరవుతారని తెలిపారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి మాజీ సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎంపీపీ నల్లగోని నాగిరెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, ఎఫ్ఎస్‌సి ఎస్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండలపార్టీ ఉపాధ్యక్షుడు పాముశ్రీను, పార్టీ పట్టణ అధ్యక్షులు కడుదుల కరుణాకర్‌రెడ్డి, ఎడవెల్లి కృష్ణ, పుస్కురి కళింగరావు, ప్రకాష్, పోషాల వెంకన్న, కిరణ్, లకావత్‌సురేష్, వాసునాయక్, గణేష్, యాకయ్య, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అవినీతి కౌన్సిలర్లు పార్టీ మారితే సుద్దపూసలవుతారా..

### - బిఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్

కొత్తగూడెం, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు, లక్షల రూపాయలు అవినీతికి పాల్పడిన కౌన్సిలర్లు , వారి భర్తలు పార్టీ మారితే సుద్దపూసలవుతారా అని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళ్లి తమ స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వారివల్ల అభివృద్ధి జరగదని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ సంస్కృతి రోజురోజుకు పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు వార్డుల వారీగా అభివృద్ధి చేయాల్సింది పోయి గోవా, హైదరాబాద్, వైజాగ్ లాంటి ప్రాంతాలకు విహారయాత్రలకు వెళ్తూ వారికి వారే ఒక రేటును ఫిక్స్ చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి వారితో పార్టీలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలు వారికి ఓట్లు వేయవద్దని, ఈసారి ఆలోచించి ఓట్లు వేయాలని అన్నారు. ఈ సమావేశంలో సాయి, నాగుల రవికుమార్, శనిగరపు నిరంజన్‌కుమార్, సందెల సందీప్ పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం

చండ్రుగొండ, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:



మండలంలోని అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన బాలుడు తమ్మిశెట్టి నాగచైతన్య నాలుగు రోజులుగా అదృశ్యం అయ్యాడు. ఎస్సై మాచినేని రవి కథనం ప్రకారం... అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన వెంకట రమణ, దుర్గారావు దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. పది నెలల క్రితం వెంకటరమణ భర్త దుర్గారావు క్యాన్సర్ వ్యాధితో మృతి చెందాడు. కూతురు ఒకటో తరగతి చదువుతుంది. కొడుకు నాగచైతన్య చండ్రుగొండలోని ఎస్సీ వసతి గృహంలో ఉంటూ స్థానిక జెడ్పీ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 10వ తేదిన నాగచైతన్య అయ్యన్నపాలెంలోని ఇంటికి వెళ్ళాడు. నాలుగు రోజులు బాగానే ఉన్నాడు. ఈ నెల 14వ తేదిన తల్లి వెంకటరమణ బడికి వెళ్లమని చెప్పింది. కొడుకు నాగచైతన్య వెళ్లనని చెప్పాడు. ఆమె కూలీకి వెళ్లి ఇంటికి వచ్చిన తర్వాత కొడుకు ఇంట్లో లేడు. ఆమె చుట్టుపక్కల వారిని తన కొడుకు గురించి అడిగింది. బంధువుల ఇంట్లో కూడా వాకబు చేసింది. అయినా తన కుమారుడు కనిపించలేదు. ఎక్కడ కనిపించకపోవడంతో శనివారం ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కోసమే క్రీడాపోటీలు



కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:

నిత్యం విధి నిర్వహణలో ఉంటూ మానసికంగా శారీరకంగా అనేక ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఉద్యోగుల్లో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపడమే లక్ష్యంగా ఖేలో భద్రాద్రి పేరుతో క్రీడా పోటీలు నిర్వహించినట్లు టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమరనేని రామారావు, కంచర్ల



భార్గవచైతన్యలు అన్నారు. శనివారం స్థానిక ప్రకాశం స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగిన క్రీడల ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా పంపిణీ చేయడంలో అనేక ఒత్తిళ్లు, ఇబ్బందులు ఎదురైనా అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యమని ఉద్బోధించారు. అన్ని విభాగాలు, శాఖలకు చెందిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. తొలిసారి నిర్వహించిన ఈ క్రీడల్లో ఏమైనా లోటుపాట్లు ఉంటే మన్నించాలని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు ఈ అనుభవం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం, టీఎన్‌జీవో రాష్ట్ర కార్యదర్శి వీరబాబు, సోమయ్య, రామనర్సయ్య, ప్రకాష్, జానిమియా, రమేష్, ఎం.విజయలక్ష్మీ, ఉషారాణి, కల్యాణి, అన్ని తాలూకాల అధ్యక్ష, కార్యదర్శులు, శాఖాపరమైన ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి జేజేలు

కొత్తగూడెం, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:



దేశవ్యాపనత సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌లో భాగస్వామ్యమైన కార్మిక వర్గానికి జేజేలు పలికారు నాయకులు. జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సంయుక్త కిసాన్ మోర్చ ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం పట్ల సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొలగాని బ్రహ్మాచారి, ఏజే రమేష్‌లు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం మోడీ పాలనపై కార్మికుల్లో ఎంత అసంతృప్తి ఉందో సమ్మెలో పాల్గొన్న కార్మికుల సంఖ్య జిల్లాలోని అన్ని మండల, పట్టణ, జిల్లా కేంద్రాల్లో జరిగిన భారీ ప్రదర్శనలు ఇందుకు ఉదాహరణ అని అన్నారు. కార్మికవర్గం ఉనికికే ప్రమాదకరమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని భారత ప్రజల ఆస్తులను, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



చండ్రుగొండ, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన చండ్రుగొండ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటంనిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో పరాయి పాలన వద్దంటూ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టి అత్యధిక మెజార్టీతో గెలుపొందారని, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ఎనలేని కృషి చేశారన్నారు. ముఖ్యంగా సాగునీరు, తాగునీరు, విద్యుత్, విద్య, ఆరోగ్య శాఖలపై ప్రత్యేక దృష్టి సారించి పెను మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ వ్యాప్తంగా అందరి మన్ననలు పొందిన ఏకైక సీఎం కేసీఆర్‌గా కేసీఆర్ పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ప్రజలందరి ఆశీసునసలతో నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉంటూ నిత్యం ప్రజాక్షేత్రంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, రాందాస్, మేడా మోహన్‌రావు, మదిరాల చిన్న పిచ్చయ్య, నాగేశ్వరరావు, సూర వెంకటేశ్వర్లు, కేలోత్ శ్రీనివాస్, గుగులోత్ శ్రీనివాస్, భూపతి రమేష్, మారుతి సత్యనారాయణ, దడిగల మల్లేష్, బానోత్ బాలు, పాండ్ర ఆంజన్‌రావు హనుమంతరావులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం(బీఆర్ఎస్‌వీ) జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని మాతా శిశు కేంద్రంలో బాలింతలకు ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, బీఆర్ఎస్‌వీ నేతలు షేక్ పాషా, యాసిన్, గోపి, ధీరజ్, సాయి, అఫ్జల్, రాజు, శ్రీను, నవీన్, అశోక్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు హాజరైన రంగాకిరణ్



కొత్తగూడెం, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:

ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు జిల్లా బీజేపీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ హాజరయ్యారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఢిల్లీలో నిర్వహిస్తున్నారని, జాతీయ పార్టీ ఆహ్వానం మేరకు ఆయన ఢిల్లీ చేరుకొని సమావేశంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాని నరేంద్రమోడీలు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, తెలంగాణలో కూడా ఎక్కువ పార్లమెంట్ సభ్యులను గెలిపించేలా పనిచేయాలని సూచించా రన్నారు.

## రేపు ఛలో భద్రాద్రి కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి



కొత్తగూడెం, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:

ఈ నెల 19వ తేదీన జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని, గుగులోత్ రాజేష్ నాయక్‌పై పెట్టిన కేసు ఎత్తివేయాలని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన బహుజన్ జేఏసీ సమావేశంలో పూసపాటి శ్రీనివాస్, తాండ్ర వెంకటేశ్వర్లు, బండిరాజుగౌడ్, కొమరం బుచ్చయ్య దొర, కురుమల్ల శంకర్‌లు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖలో వర్క్ ఆర్డర్స్, డిప్యుటేషన్లు రద్దు అయినా జిల్లాలో మాత్రం ఎయిడ్స్ అండ్ లెప్రసీ అధికారిగా ఖమ్మం జిల్లా నుంచి వచ్చిన డాక్టర్ శిరీషను డీఎంహెచ్‌వోగా నియమించడం సరికాదని అన్నారు. అర్హులైన సీనియర్ వైద్యులు ఉన్నా కానీ ఆమెను నియమించడం ఏమిటని ప్రశ్నించారు. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో వెంటనే జీవో నంబర్ 606ని అమలు చేయాలని కోరారు. 104 డ్రైవర్‌ను అకారణంగా తొలగించారని, తక్షణమే అతన్ని విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఇర్పా ప్రకాష్ దొర, జీడి శ్రీనివాస్, పంతులు నాయక్, మోహన్ నాయక్, కేశవ నాయక్, కుశాల్ నాయక్‌లు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్‌ను సన్మానించిన రజాక్

కొత్తగూడెం, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:



ఆలిండియా ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ డాక్టర్ సంజీవరెడ్డిని సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసారు. సంజీవరెడ్డి దిశ నిర్దేశం చేస్తూ భవిష్యత్తులో యూనియన్‌ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఉద్యోగుల శ్రేయస్సు కోరుతూ వారికి సహాయ సహకారాలు అందించాలని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయాణించాలని తెలపడం జరిగింది. ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ బలోపేతం చేస్తానని శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు. సంజీవరెడ్డిని జన్మదినం సందర్భంగా శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యజీత్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, నరసింహారెడ్డి, త్యాగరాజు, ఎండీ రజాక్, వెంకటేశ్వర్లు, పీతాంబరం, పాల్గొన్నారు.

# తెలంగాణ నగర్‌లో విద్యుత్ పనులు వెంటనే చేపట్టాలి



పాల్వంచ అర్బన్, - (ప్రభాతవార్త):
పాల్వంచలోని తెలంగాణనగర్‌లో అక్కడ ప్రజలతో కలిసి విద్యుత్ విషయంపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ నగర్ వనయవస్థాపకుడు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పాల్వంచ పట్టణంలో సుమారు 12 సంవత్సరాల క్రితం 817 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిలో 274 నిరుపేద కుటుంబాల వారు తెలంగాణ నగర్ పేరుమీద కాలనీ ఏర్పర్చుకున్నారు. ఆ కాలనీ స్థలం గతంలో తప్పుడు కాగితాలతో కబ్జా చేసుకున్న వ్యక్తి ఆ భూమి తనదే అంటూ 2017 సంవత్సరంలో జిల్లా కోర్టులో ఎల్‌జీవోపీ 264/2017 కేసు వేసి అక్కడ నివసిస్తున్న ప్రజలందరికీ కోర్టు నోటీసులు పంపించారు. ఆ కేసు ఇప్పటికీ జిల్లా కోర్టులో నడుస్తుందని అన్నారు. ఆ వ్యక్తి 20211 మార్చి నెలలో రాష్ట్ర హైకోర్టులో విద్యుత్ అధికారులపై, మున్సిపల్ అధికారులపై కేసు వేసి తెలంగాణ నగర్‌లో విద్యుత్, మున్సిపల్‌కు సంబంధించిన వసతులను నిలిపివేయాలని నోటీసులు పంపడంతో 2021 మార్చి నెలలో విద్యుత్ అధికారులు కాలనీకి విద్యుత్ సదుపాయం నిలిపివేశారు. ఈ విషయమై తాము కూడా హైకోర్టులో కేసు వేయగా అన్ని కేసుల్లో గెలిచామని, కరెంట్ సదుపాయం కల్పించకపోవడంతో మళ్లీ హైకోర్టులో కేసు వేశామని అన్నారు. నూతన విద్యుత్ సదుపాయం కోసం సుమారు రూ2.50 లక్షలు మంజూరు చేశారని, ఆ పనులు మొదలు పెట్టగానే స్థానిక ఫారెస్ట్ అధికారులు వచ్చి పనులు నిలిపివేశారని, అసలు ఫారెస్ట్ అధికారులపై ఎటువంటి ఫిర్యాదు తెలంగాణ నగర్ విషయంలో అందకపోయినా వచ్చి పనులు ఆపడం బాధాకరమని అన్నారు. తమకు న్యాయం చేయాలని, తమను ఆదుకోవాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరహాలరావు, శ్రీను, రాము, ప్రశాంత్, లక్ష్మణ్, కిట్టు, ప్రవీన్, రామి నాయుడు, వీరన్న, వెంకటరమణ, మల్లిక, మణెమ్మ, అన్నపూర్ణ, శాంత, మంగ, రాధ పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



ములకలపల్లి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత 70వ జన్మదిన వేడుకలు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ మెహరామణిలు కేసీఆర్ జన్మదిన కేక్‌ను కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని, జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మండల పరిధిలోని కమలాపురంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు శెనగపాటి సీతారాములు, పామర్తి వెంకటేశ్వరరావు, ఇనుగంటి రాము, తాండ్ర రాంబాబు, మాజీ సర్పంచ్‌లు బైటి రాజేష్, వాడే నాగరాజు, కోండ్రు సుందర్‌రావు, సూరం పుల్లారావు, ఏసుపాక వెంకటేశ్వర్లు, శేషు, రాంబాబు, నతానియేల్, తానం కృష్ణ, ఊరబెద్ది వెంకన్న, గొల్ల పెంటయ్య, జక్కా ఉపేందర్, సాయి, వంశీ, సుధీర్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

పాల్వంచ, ఫిబ్రవరి 17 - (ప్రభాతవార్త):
తెలంగాణ జాతిపిత, తెలంగాణ ప్రజల జల ప్రదాత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను గాంధీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. నిండునూరేళ్ళ కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. స్వీట్లు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా వీరన్న, గుగులోత్ రాంబాబు, దాబా శంకర్, ధరావత్ దినేష్, రతన్, హరి, రామకృష్ణ, కౌశిక్, యాకేష్, నర్సి, నవభారత్ ఆనంద్‌లు పాల్గొన్నారు.



# వేసవిలో మంచి నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించండి....

## ఎంపీడీవో జి రవీందర్

కామేపల్లి,ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):
వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో జి రవీందర్ శనివారం పిలుపునిచ్చారు. కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేసవిలో మిషన్ భగీరథ నీటి సరఫరా, ఉపాధి పనులు, కూలీల భాగస్వామ్యం పెంపుదల, నర్సరీలలో మొక్కల పెంపకం, అభివృద్ధి, ఇంటి పన్నుల వసూళ్ళు, సీసీ రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై శనివారం మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన మండల స్థాయి ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగించారు. వేసవిలో అందరికీ త్రాగునీరు



అందించడమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని కోరారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో కూలీల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. ఇంటి పన్నులను వసూలు చేసి నిర్దేశించిన లక్ష్యాలను పంచాయితీ కార్యదర్శులు అధిగమించాలని కోరారు. ఉదయం 7గంటల నుండి రాత్రి 7గంటల వరకు పంచాయితీ కార్యదర్శులు బాధ్యతగా విధులు



నిర్వహించాలన్నారు. సమయపాలనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఈజీఎస్ ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ చామల్ల వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈఈ పి సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, పీఆర్ఏఈ ఎం వాసు, మండల పరిషత్ సిబ్బంది, మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనమా ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 17 - (ప్రభాతవార్త):
బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు జరిగాయి. పాత పాల్వంచలోని మాజీ మంత్రి వనమా స్వగృహంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ జాతిపిత, తెలంగాణ జల ప్రదాత మాజీ సీఎం కేసీఆర్ నిండునూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎడవల్లి కృష్ణ, కిలారు నాగేశ్వరరావు, బరపటి వాసుదేవరావు, ఎంపీపీలు సరస్వతి, భూక్యా సోనా, బదావత్ శాంతి, మండె వీరహన్మంతరావు, మహిపతి రామలింగం, కాంపెల్లి కనకేష్ పటేల్, బూక్యా రాంబాబు, రాజుగౌడ్, అన్వర్‌పాషా పాల్గొన్నారు.

# సొసైటీకి అధ్యక్ష పదవికి తీర్దాల రాజీనామా

### ఉపాధ్యక్షుడు రోశయ్యకు చైర్మన్ బాధ్యతలు

కామేపల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):
కామేపల్లి సొసైటీ చైర్మన్ పదవికి తీర్దాల చిదంబరరావు శనివారం రాజీనామా చేశారు. మొత్తం సొసైటీ పరిధిలో 13మంది డైరెక్టర్లు ఉండగా 12మంది డైరెక్టర్లు చైర్మన్ చిదంబరరావుపై అవిశ్వాస నోటీసు అందించారు. దీంతో జిల్లా సహకార అధికారులు ఈ నెల 19న అందుకు సంబంధించిన అవిశ్వాసంపై ఓటింగ్



ప్రక్రియను నిర్వహించనున్న నేపథ్యంలో ముందస్తుగానే చైర్మన్ పదవికి చిదంబరరావు జిల్లా అధికారులకు రాజీనామా లేఖను అందించారు. దీంతో జిల్లా సహకార అధికారులు ఉపాధ్యక్షుడు కాట్రాల రోశయ్యకు చైర్మన్ బాధ్యతలు అప్పగించారు.ప అందుకు సంబంధించిన ఉత్తర్వుల కాపీని సీఈవో గాదె నాగయ్య, రోశయ్యకు అందజేశారు. దీంతో ఆదివారం ఆయన పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.

## రజక సంఘం సొసైటీ రెన్యువల్ చేయించుకోవాలి

పాల్వంచ అర్బన్, - (ప్రభాతవార్త):
రజక సోదరులు జిల్లాలో వందకు పైగా రజక కోపరేటీవ్ సొసైటీలు ఉన్నవని, అందులో మీ మండలంలో కో ఆపరేటీవ్ సొసైటీస్ ఉన్నవి ఈ నెలలోపు రెన్యువల్ చేయించుకోవాలని బీసీ కార్పోరేషన్ ఉతనతర్వులు జారీ చేసింది. ఈ నెల 26వ తేదీన సోమవారం వాషర్‌మెన్ కో ఆపరేటీవ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులతో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఆఫీస్‌లో విస్తృత స్థాయి సమావేశం ఉందని, ఈ కార్యక్రమంలో బీసీ కార్పోరేషన్ అధికారులు హాజవరుతున్నారు. పాల్వంచ దమ్మపేట క్రాస్‌రోడ్ చిటికెన ముసలయ్య నివాసంలో ఈ సమావేశం ఉంటుందని, హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముదిగొండ రాంబాబు, చిటికెన ముసలయ్య



## ముగ్గురు వ్యక్తులపై బైండోవర్ కేసులు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త):
దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకనాపల్లి గ్రామానికి ముగ్గురు వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసులు శనివారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. ములకనాపల్లి గ్రామానికి చెందిన కాక వీరస్వామి, కాక సత్తిబాబు, తుర్రం సురేష్‌లు గతంలో జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగలను అమర్చి నేర చరిత్ర కలిగి ఉందని, సత్ప్రవర్తన కోరుతూ ముగ్గురిని దుమ్ముగూడెం తహసిల్దార్ ముందు పోలీసులు బైండోవర్ చేశారు. ఇకపై ఎవరైనా అడవి జంతువులను వేటాడడానికి విద్యుత్ తీగలను అమర్చినట్లు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అశోక్ హెచ్చరించారు.

# ‘గణితం’... ఇక ఈజీ సబ్జెక్టే..







- నిరుపేద విద్యార్థుల కోసం ప్రత్యేక మెటీరియల్...
- స్వయంగా రాసి ప్రచురించిన అధ్యాపకుడు
- ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదివే విద్యార్థులకు మరింత సులభతరం
- ప్రభుత్వ కాలేజీల విద్యార్థులకు ఉచితంగా అందజేత
- పరీక్షల సమయంలో ఒత్తిడిని తగ్గించేందుకు ఎంతో ఉపయోగం
- కలెక్టర్ చేతుల మీదుగా మెటీరియల్ ఆవిష్కరణ చేయించిన ‘హరిబాబు’
- అధ్యాపకుడిని అభినందించిన కలెక్టర్...

**కొత్తగూడెం, ఫిబ్రవరి 17 – ప్రభాతవార్త:**

“వేలకు వేలు ఫీజులు కట్టలేని ధీన స్థితిలో ఉన్న వారు... ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, వసతి గృహాల్లో ఆశ్రయం పొంది విద్యనభ్యసిస్తున్న మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు... గణితం అంటే భయపడి దిగులు చెందుతున్న వారికి... పరీక్షల సమయంలో ఏం రావాలి... ఎలా చదవాలి... గణితంలో మార్కులు ఎలా సాధించుకోవాలనే విధంగా... సులువైన పద్ధతిలో తరగతి గదిలో ముందు వరుసలో కూర్చునే విద్యార్థులతో పాటు చివరి వరుసలో కూర్చునే విద్యార్థులకు సైతం ఇట్టే అర్థమయ్యే ఫార్ములాలు... ఎలాంటి స్ట్రెస్‌కు గురికాకుండా సులభంగా గణితంలోని సమస్యలను పరిష్కరించుకుంటూ ఉత్తీర్ణత సాధించేందుకు వీలుగా... కేవలం ప్రభుత్వ కాలేజీలలో చదువుతున్న విద్యార్థుల కోసమే... ఈ మెటీరియల్‌ను తయారు చేశారు.. అధ్యాపకుడు హరిబాబు...” కార్పోరేట్ కాలేజీల్లో చదివే పిల్లలకు ఎంతో నాణ్యమైన, ఎక్కువ మార్కులు సాధించేలా మెటీరియల్స్‌ను అందజేస్తారు. లేదా వారే కొనుగోలు చేసుకుంటారు. కానీ ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఆర్థిక స్థోమత లేక అంత డబ్బులు పెట్టి కొనుగోలు చేసుకోలేక పాఠ్యపుస్తకాలు, తరగతి గదుల్లో లెక్చరర్లు చెప్పే నోట్‌బుక్స్‌ను ఫాలోఅవుతుంటారు. అందుకే నిరుపేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తన సర్వీస్‌లో ఇప్పటి వరకు తను నేర్చుకున్న విషయాలు, తన అనుభవాలతో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగానే అందించేందుకు ముందుకొచ్చారు ఈ అధ్యాపకుడు...

**– కలెక్టర్ చేతుల మీదుగా మెటీరియల్ ఆవిష్కరణ చేయించిన ‘హరిబాబు’**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కేజీబీవీ విద్యాలయాల్లో చదువుకుంటున్న ఇంటర్మీడియట్ ఎంపీసీ విద్యార్థులకు గణితశాస్త్రంలో 1బీ, 2బీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేయడానికి రాసి, ప్రచురించిన పుస్తకాలను శనివారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల చేతుల మీదుగా ఆవిష్కరించారు. పుస్తక రచయిత, గణితశాస్త్ర అధ్యాపకుడు టి.టి.హరిబాబు స్వయంగా రచించి యారో ఎంటర్‌ప్రైజెస్ వారి ఆర్థిక సహకారంతో పుస్తకాలను ప్రచురించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు, కేజీబీవీల్లో అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఉపయోగపడటం కోసం వీటిని అందించడం జరుగుతుందని హరిబాబు తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఒత్తిడి తగ్గించి సులభమైన పద్ధతిలో గణితంలో ఎక్కువ మార్కులు సంపాదించడానికి ఈ పుస్తకాలు ఉపయోగపడతాయి. ఈ పుస్తకానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ముందుమాట రాసి ప్రోత్సహించినందుకు పుస్తక రచయిత హరిబాబు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని విద్యార్థులందరికీ ఉపయోగపడేలా పుస్తకాలను రచించి పంపిణీ చేస్తున్న పుస్తక రచయిత హరిబాబును కలెక్టర్ అభినందించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు సహాయపడే విధంగా పుస్తకాలను ఉచితంగా సరఫరా చేయడం వల్ల చాలా మంది విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని, ఈ మెటీరియల్ వల్ల విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధిస్తారని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనరాణి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**– హ్యాట్సాఫ్ హరిబాబు...**

“తాను చదువుకునే సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులు... తాను పడిన కష్టాలు... నాణ్యమైన విద్య అందక చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు నిరుపేద విద్యార్థులు మరలా అలాంటి కష్టాలు పడకూడదని భావించి ఎవరికీ రాని ఆలోచనతో... అందరిచేత హ్యాట్సాఫ్ అనిపించుకుంటున్నారు లెక్చరర్ హరిబాబు సార్...” ఎవరో వస్తారు... ఏదో చేస్తారు... ఎవరైనా మన కోసం ఏదో ఒకటి చేస్తే బాగుంటుందిలే అని ఆలోచన చేయకూండా అసలు నా వంతు సాయంగా విద్యార్థులకు నేను ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించి మరీ తన అనుభవాలను రంగరించి తాను నేర్చుకున్న జీవిత పాఠాలు, పుస్తక పాఠాలను ఒకసారి నెమరువేసుకొని గణిత శాస్త్రం అంటే భయపడే వారి కోసం సులువైన పద్ధతిలో మెటీరియల్ తయారు చేయాలని ఆలోచన చేశారు మన సార్... ఆ ఆలోచనను ఆచరణలో పెట్టి మరీ నిరూపించుకున్నారు. తాను కష్టపడి చదివి ఉద్యోగం సాధించి సాఫీగా సాగిపోతున్న తన లైఫ్‌లో ఏదో తెలియని అసంతృప్తి మిగిలిపోయింది. అదే ఈ పుస్తక రచనకు దారితీసింది. నిరంతరం విద్యార్థుల కోసం ఏదో ఒకటి చేయాలనే తపన ఉన్న అధ్యాపకుడు ఏం చేస్తే బాగుంటుందని తన మెదడుకు మరింత పదును పెట్టి ఈ మెటీరియల్‌ను రూపొందించారు. అనుకున్నదే తడవుగా మెటీరియల్ తయారీని మొదలు పెట్టి పూర్తి చేసి ఇప్పుడు ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధమవడంతో తోటి అధ్యాపకులు, విద్యావేత్తలు, ఉన్నతాధికారులు ఆయనకు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



# అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు

- వలలు, ఉచ్చులు, వైర్లు, విషపదార్థాలు, బాణాలు స్వాధీనం
- అడవుల్లో వన్యప్రాణుల వేట నిరోధానికి స్పెషల్ డ్రైవ్
- మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోయినుద్దీన్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17 ః**

అడవుల్లో జంతువులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్యేకంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణుల వేట నిరోధానికి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోయినుద్దీన్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎఫ్‌డీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఫారెస్టు శాఖ ఆధ్వర్యంలో 29 వలస ఆదివాసీ గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అడవుల్లో జంతువుల వేటకు ఉపయోగించే వల, ఉచ్చులు, వైర్లు, విషపదార్థాలు, బాణాలు, బరిశెలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో వేటగాళ్ల గుర్తింపు, వేటకు ఉపయోగించే పరికరాలు స్వాధీనంతోపాటు గత రికార్డులు కేసుల ప్రకారం సోదాలు నిర్వహిస్తున్నామన్నారు. అటవీ జంతువుల వేట అడ్డుకునేందుక ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఈ ప్రత్యేక డ్రైవ్‌లో అధికారులు అటవీ ప్రాంతాల్లో పర్యటించి వేటగాళ్లను గుర్తించడంతోపాటు వారి వాడే పరికరాలు స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నామన్నారు. అడవుల్లోని వలస ఆదివాసీ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో



పరిశీలిస్తున్నామన్నారు. అన్ని వేటలకు ఉపయోగించే మెటీరియల్, పరికరాలను స్వాధీనం చేసుకుంటున్నామని అన్నారు. అటవీ జంతువుల కోసం వేటగాళ్లు కరెంటు వైర్లు పెడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు అనేక రకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చట్ట విరుద్ధమైన వన్యప్రాణుల వేటకు అందుకోసం ఉపయోగించే వస్తువులు, పరికరాల సమాచారం తెలిస్తే వెంటనే ఫారెస్టు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం, అశ్వాపురం ఎఫ్ఆర్‌వో ద్వాలియా, తేజస్వీని, రమేష్, సెక్షన్ ఆఫీసర్లు గోవిందు, వెంకటలక్ష్మీ, నాగరాజు పాల్గొన్నారు.

# స్టోర్స్ ఇన్వెంటరీ కాస్ట్ తక్కువగా ఉండాలి

- మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(స్టోర్స్) మాచారయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17 ః**



స్టోర్స్ ఇన్వెంటరీ కాస్ట్ తక్కువగా ఉండేటట్లుగా చూడాలని భారీ యంత్రాలు తదితర సామాగ్రి లోడింగ్, అన్‌లోడింగ్ సమయాల్లో ఎలాంటి ప్రమాధాలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సింగరేణి జీఎం(స్టోర్స్) మాచారయ్య అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియా అధికారులతో సమావేశం అయ్యారు. స్టోర్స్ ప్రొసిజర్ పర్చస్ ప్రొసిజర్, ఇన్వెంటరీ, స్క్రాప్ డిస్పోజల్ తదితర అంశాలపై చర్చించి తగు సూచనలు చేశారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో మాచారయ్యను ఘనంగా సన్మానించారు. ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, ఎం.నర్సి రెడ్డి, దీక్షితులు, ఎస్.రమేష్, శ్రీనివాసమూర్తి, వేణుమాధవ్, ఎం.అనురాధ, జె.శ్రీనివాసరావు, అబ్దుల్ షబ్బీరుద్దీన్, సాయిల సురేష్ పాల్గొన్నారు.

# 28 నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## అధికారులకు మధుసూదన్ నాయక్ ఆదేశాలు



**ఖమ్మం,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః**

ఈ నెల 28 నుండి మార్చి 16వరకు ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ డి మధుసూదన్‌నాయక్ అధికారులను శనివారం ఆదేశించారు. కలెక్టరేట్‌లో లైన్ డిపార్ట్‌మెంట్‌లకు సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరీక్షలను నిర్వహించటానికి 70సెంటర్స్‌లను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరగనున్నాయి. ఒక్క నిమిషం ఆలస్యమైన గాని పరీక్ష హాల్ లోనికి అనుమతించబడదని డీఐఈవో కె రవిబాబు తెలిపారు. ఈ పరాక్షలకు మొదటి సంవత్సరానికి 18,481మంది, ద్వితీయ సంవత్సరానికి 18,097మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. పోలీసు వారి సహాకారంతో పరీక్ష సెంటర్లలో బందోబస్తు ఏర్పాటు చేయాలని, అదే విధంగా సోషల్ డిపార్ట్‌మెంట్ వారు అన్సర్ బండిల్స్‌లను రిసీవ్ చేసుకోవాలని, హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు ప్రతి సెంటర్లలో హెల్త్ అసిస్టెంట్ ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ఫ్యాకెట్లను ఏర్పాటు చేయాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుటకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, ప్రతి పరీక్ష కేంద్రాలకు సరిపడా ఇన్విజిలేటర్లను టీచర్లను నియామకం చేయాలని డీఐ ఈవోకి అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఐఈవో రవిబాబు, డీఈవో సోమశేఖర్‌శర్మ, కె సతీష్, స్పెషల్ బ్రాంచ్, డీఎం అండ్ హెచ్‌వో రాముునాయక్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్, ఆర్టీసీ, విద్యుత్ శాకల అధికారులు పాల్గొన్నారు.

# సొసైటీ అధ్యక్ష ఎన్నికకు సన్నాహాలు

- చైర్మన్ రేసులో రావూరి సైదుబాబు
- ఈ నెల 20న ముహూర్తం ఖరారు
- ఏడు దశాబ్దాల తరువాత అవిశ్వాసం
- డిసివో మురళీధర్‌రావు ప్రకటన





**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:**

రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం నూతన సొసైటీ అధ్యక్ష స్థానానికి ఎన్నిక నిర్వహించాలని కోరుతూ అధికారికంగా ప్రకటన వెలువడింది. ఈ నెల 20వ తేదీ మంగళవారం ఉదయం 11గంటలకు సంఘ కార్యాలయంలో అధ్యక్ష ఎన్నికకు సన్నాహాలు జరుగుతున్నాయి. జిల్లా సహకార శాఖ అధికారి వి. మురళీధర్‌రావు ఎన్నిక నిర్వహించటానికి ప్రకటన జారీచేశారు. వివి.పాలెం సొసైటీలో ప్రప్రథమంగా అధ్యక్షుడి అవిశ్వాసాన్ని ఎదుర్కొన్నారు. ఏడు దశాబ్దాల చరిత్రలో ఉన్నటువంటి ఈ సంఘానికి రైతులు, అధికారావర్గాల్లో పేరుప్రఖ్యాతులు వుంది. సంఘ పరిధిలో వేపకుంట్ల, ఖమ్మం, అల్లీపురం వంటి సంఘాలను వివి.పాలెంలో విలీనం చేశారు. ఆనాటి నుండి నేటి వరకు పరిపాలించిన పాలకవర్గం పూర్తి స్థాయిలో ఎలాంటి వివాదాలు, అవిశ్వాసాలు లేకుండా పదవీకాలాన్ని పూర్తిచేసుకుంటూ వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార మార్పిడి మారిన నేపథ్యంలో ఇప్పటివరకు సొసైటీ ఛైర్మన్‌గా పనిచేసిన కూరాకుల నాగభూషయ్యను సంఘానికి చెందిన మెజారిటీ సభ్యులు అవిశ్వాసం పెట్టడంతో పదవిని కోల్పోయారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించడంతో నాగభూషయ్య సంఘ ఛైర్మన్‌తో పాటు డిసిసిబి ఛైర్మన్ పదవిని కూడా కోల్పోవాల్సి వచ్చింది. ఖాళీగా వున్న సొసైటీ ఛైర్మన్ స్థానంలో ఉపాధ్యక్షుడిగా ఉన్న రావెళ్ళ శ్రీనివాసరావును తాత్కాలిక ఛైర్మన్‌గానియమితులయ్యారు. కేవలం రోజుల వ్యవధిలోనే తిరిగి కొత్త అధ్యక్షుడి ఎన్నిక నిర్వహణకు ఈ నెల 20న ముహూర్తం ఖరారు చేశారు.డిసివో మురళీధర్‌రావు సంఘంలోని డైరెక్టర్లకు అధికారికంగా సమాచారాన్ని అందించారు. ఈ సంఘంలో మొత్తం 13మంది డైరెక్టర్లు ఉండగా వారిలో 11మంది అధ్యక్షుడు నాగభూషయ్యకువ్యతిరేకంగా జనవరి 11న అవిశ్వాసం ప్రకటించారు. ఆనాటి డిసివో వి.విజయకుమారి జనవరి 27వ తేదీన సంఘంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి 11మంది డైరెక్టర్లు కూరాకులకు వ్యతిరేకంగా ఓటు వేసినవిషయం తెలిసందే దీన్ని సవాలు చేస్తూ ఆయన హైకోర్టును ఆదేశించడంతో ఫలితాన్ని రిజర్వులో ఉంచుతూ ప్రకటన చేయలేదు న్యాయస్థానం ఆదేశాలు పురస్కరించుకొని సదరు నాగభూషయ్య అవిశ్వాసం నెగ్గడంతో కొత్త అధ్యక్షుడి ఎన్నిక అనివార్యం అయింది. కూరాకుల అటు సొసైటీ ఛైర్మన్, ఇటు డిసిసిబి ఛైర్మన్ పదవిని సైతం కోల్పోవడం జరిగింది. ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన కొత్త అధ్యక్షుడిగా సమావేశంలోని 11మంది డైరెక్టర్లు కలిసి రావూరి సైదుబాబును ఎన్నుకోవడానికి కసరత్తు జరుగుతుంది. డైరెక్టర్ గా వున్న సైదుబాబు కూడా ఛైర్మన్ పదవిపై గంపెడాశ పెట్టుకున్నారు. మొత్తం మీద గత నెలన్నర రోజులనుండి సొసైటీలో జరుగుతున్నరాజకీయ పరిణామాలు ఎట్టకేలకు తెరపడనుంది.

# శిక్షణ కలెక్టర్ ఆకస్మిక సందర్శన

## - విత్తనగోదాం తనిఖీలు



**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:**

ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్ మయాక్‌సింగ్ శనివారం గ్రామాలబాట పట్టి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. శిక్షణ కలెక్టర్‌గా నియమితులైన ఆయన తొలిసారి రఘునాథపాలెం మండలాన్ని సందర్శించారు. మండలపరిషత్ కాంప్లెక్స్ ఎదురుగా జింకల తండా రోడ్డు మార్గంలో వున్నటువంటి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం విత్తనగోదాం ప్రాసెసింగ్ ప్లాంట్ ని అధికారులతో కలిసి కలియతిరిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ భిక్షంను పలుఅంశాలను అడిగి తెలుసుకోవడం జరిగింది కార్యాలయం గోదాం తీరుతెన్నులు అక్కడ పనిచేస్తున్న కార్మికుల వివరాలను పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్‌రావు, విత్తనసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.






# ఎస్‌బిఐటీలో ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

**ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః**

ఖమ్మం ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇన్నోవేషన్ సెంటర్‌ను ఛైర్మన్ గుండాల కృష్ణ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఖమ్మం మున్సిపల్ కార్పోరేష్ కమీషనర్ ఆదర్శ్ సురభి హాజరై మాట్లాడుతూ.... విద్యార్థుఉల ఎంచుకున్న రంగంలో రాణించేందుకు వారిలో ఉన్న నైపుణ్యాన్ని మారుతున్న పరిజ్ఞానానికి అనుగుణంగా పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలను రూపొందించాలంటే ప్రతి విద్యార్థి ఆత్మ విశ్వాసం, నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిగా విచ్చేసిన టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ.... విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు వయస్సుతో, విద్యతో సంబంధం లేదన్నారు. అనంతరం విషయ పరిజ్ఞా:నం కలిగి ఉంటే వినూత్న ఆలోచనలు వాటంతట అవే వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ... తమ కళాశాల విద్యార్థులు జీవితంలో ఉన్నత రంగంలో స్థిరపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడుతున్నామని తెలపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ డా॥ కె అమిత్ బింధాజ్, ఎకాడమిక్ డైరెక్టర్స్ గంథం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ గాయత్రి తన్విష...!

## ఇండియన్ బ్రిలియన్స్‌లో స్టేట్ టాఫర్‌గా నిలిచిన రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థిని

**ఖమ్మం విద్యావిభాగం,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః**




ఇండియన్ బ్రిలియన్స్ ఒలంపియాడ్స్ వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థిని కె గాయత్రి తన్విష రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి శనివారం సాధించారు. భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో అతిథులచే మెమోంట్, స్టేట్ టాఫర్ సర్టిఫికెట్‌లను అందుకున్నారు. ఈ సందర్భంగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.... మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందిన కె గాయత్రి తన్విషని అభినందించి, రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు అన్ని రంగాలలో తమ ప్రతిభ కనపరుస్తున్నారంటూ విద్యార్థి దశ నుంచే మంచి క్రమశిక్షణ, అలవాట్లు, కష్టపడే తత్వం, ఆచరణ వంటి విత్తనాలు నాటితే గెలుపు అనే పంట వస్తుందన్నారు. మనం అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, పుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని పొందుతూనే సామాజిక స్పృహతో మెధావులుగా తీర్చిదిద్దబడాలని, ప్రతి విద్యార్థి న్యాయంగా, నీతిగా, నిజాయితిగా జీవించాలని తెలియజేస్తూ విద్యార్థులలో అమోఘమైన స్ఫూర్తిని నింపి వారిని ప్రేరేపిస్తూ వారి భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను రూపొందిస్తూ అన్ని రంగాలలో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధే ధ్యేయంగా అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రదానోపాద్యాయులు ఎం ప్రసన్నరావు పాల్గొన్నారు.




# ఘనంగా ఎంపిడిఓ చంద్రశేఖర్‌కు వీడ్కోలు సమావేశం

పినపాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎంపిడిఓల బదిలీలో భాగంగా మండలంలో ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వహించిన చంద్రశేఖర్‌కు ఖమ్మం జిల్లా కల్లూరు మండలానికి బదిలీ అయింది. ఈ సందర్భంగా గడిచిన 9 నెలల కాలంలో మండలంలో సేవలు అందించినందుకు గాను ఎంపిడిఓ చంద్రశేఖర్‌కు ఎంపిపి గుమ్మడి గాంధీ అధ్యక్షతన స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపిఓ, పలు శాఖల అధికారుల సమక్షంలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి గుమ్మడి గాంధీ మాట్లాడుతూ తొమ్మిది నెలల కాలంలో ఎంపిడిఓ చంద్రశేఖర్ మండల ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలను అందించడం జరిగిందని, మంచి వాతావరణంలో ప్రజలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై స్పదించి వెంటనే పరిష్కరించడంలో తనవంతు కృషి చేయడం జరిగిందని అన్నారు. బదిలీపై వెళుతున్నప్పటికీ ఎంపిడిఓగా అందించిన సేవలు



ఎప్పటికీ మర్చిపోలేమని గుర్తు చేశారు. అనంతరం ఎంపిఓ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగంగా ఎంపిడిఓ చంద్రశేఖర్ అందించిన సహాయ సహకారాలు వెలకట్టలేనివని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా తమకు ఎలాంటి అవసరం వచ్చినా వెంటనే స్పందించి తమ కార్యక్రమాలు సజావుగా సాగడానికి ఎంతఓ సహకారం అందించడం జరిగిందని తెలిపారు. మండలంలో తక్కువ సమయం సేవలు అందించినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో తోడ్పాటు అందించారని, జిల్లాలోనే మన మండలం మంచి స్థానం ఏర్పరుచుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పలువురు అధికారులు ఎంపిడిఓ చంద్రశేవఖర్‌ను శాలువా కప్పి మెమోంటో అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపంటి సత్యం, పోలిశెట్టి హరీష్, అసిస్టెంట్ ఇంజనీర్, పంచాయతీ రాజ్ రెనాల్డ్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ విజయకృష్ణ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అడపా శ్రీనివాసరావు, మండలంలో ఎంపిడిఓ బాధ్యతలు చేపట్టిన రాఘువరపు రామకృష్ణ, ఎపిఓ స్వామి, పంచాయతీ కార్యదర్శులు ఈజిఎస్ మెట్, కార్యాలయ సిబ్బంది కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు డీఎస్పీ, సీఐను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17 :



మణుగూరు డీఎస్పీగా వంగ రవీందర్‌రెడ్డి, సీఐగా ఎస్.సతీష్ కుమార్‌లు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ కేవీ రావు, శివసైదులు, పుచ్చకాయల శంకర్, వెంకట్రావ్‌గౌడ్, షేక్ లతీఫ్, కొత్తపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోకు ప్రణాళికలు సిద్ధం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ తెలిపారు. ఆయన శనివారం మణుగూరు పీహెచ్‌సీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 3న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఇందుకు గాను 5 రూట్లు, 48 బూత్‌లు, 86 టీమ్‌లు, 178 మంది సిబ్బందితో పల్స్ పోలియో కార్యక్రమానికి సిబ్బందిని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 0-5 సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు ఇప్పించాలని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ నిశాంత్‌రావు, సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, సత్తెమ్మ, జానకీ, పుష్ప, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో చోరి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17 :

మణుగూరు పట్టణంలోని బాపనకుంటలో శుక్రవారం అర్ధరాత్రి చోరి జరిగింది. మహ్మద్ జాఫర్ ఇంటి తాళాలు దొంగలు పగలగొట్టి రూ.1లక్ష20వేలు నగదు, అర తులం బంగారం, 18 తులాల వెండిని ఎత్తుకెళ్లారు. శనివారం హైదరాబాద్ నుండి తిరిగి ఇంటి వచ్చిన యాజమాని జాఫర్ ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక వితరణ

### కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

### కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల

పినపాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మండల కేంద్రం పినపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుంకరి రాములు, అతని భార్య ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. గ్రామ పంచాయతీకి ఆయన రెండుసార్లు ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ మృతుల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ పార్టీకలతీతంగా గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా సుంకరి రాములు ఎన్నో సేవలు అందించారని అటువంటి వ్యక్తి చనిపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. 1998 నుంచి 2003, 2008 నుంచి 2013 వరకు రెండు దఫాలుగా ఎన్నిక అయ్యారని అన్నారు. పార్టీకి సుదీర్ఘకాలం సేవలు అందించిన నేపథ్యంలో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్‌లో అండగా ఉటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టెముక్కల స్వతంత్ర రెడ్డి, మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, సల్లూరి రామచంద్రయ్య, తన్నీరు రాము, సయ్యద్ ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీలో చేరికలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఇతర యూనియన్లకు చెందిన 20 మంది కార్యకర్తలు శనివారం ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్య క్షులు వి.కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. ఆయన అందరికి యూనియన్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఐఎన్‌టీయూసీ విధివిధానాలు నచ్చి యూని యన్‌లో చేరినట్లు వారు తెలిపారు. గట్టయ్య యాదవ్, షాబుద్దీన్, రాములు, మస్తాన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17 :



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్‌పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలను మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని తెలంగాణ భవన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యూసఫ్ షరీఫ్, ముద్దంగుల కృష్ణ, కుంట లక్ష్మణ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ పొందాలంటే ఆధార్ నమోదు తప్పని సరి

### అసిస్టెంట్ ఇంజనీర్ కావ్య

పినపాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టనున్న గృహజ్యోతి పథకానికి అర్హులైన లబ్ధిదారులు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పొందాలంటే వారి విద్యుత్ కనెక్షన్ నెంబర్‌కు తప్పనిసరిగా ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మండల విద్యుత్ శాఖ ఏఈ కావ్య విద్యుత్ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ గృహ జ్యోతి పథకానికి సంబంధించి ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారునికి ఆధార్ లేకపోతే వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించారు. అథెంటిఫికేషన్ చేసే సమయంలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ నెంబర్ చూపించాల్సి ఉంటుందని, శాశ్వత ఆధార్ నెంబర్ వచ్చే వరకు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ నెంబర్‌తో పాటు ఫొటో ఉన్న బ్యాంక్ పాస్‌పుస్తకం, పాన్, పాస్‌పోర్టు, రేషన్ కార్డు, ఓటర్ ఐడి, ఉపాధి హామీ పథకం కార్డులు, కిసాన్ పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు లేదా గెజిటెడ్ అధికారి సంతకం చేసిన ధృవీకరణ పత్రం అధికారులకు సమర్పించాల్సిన ఉంటుందని తెలిపారు. అదెంటిఫికేషన్ సమయంలో వేలిముద్రలు తీసుకుంటారని, బయోమెట్రిక్ పని చేయకపోతే ఐరిస్‌తో ప్రయత్నిస్తారని, లేని పక్షంలో ఓటిపితో అథెంటిఫికేషన్ చేస్తారని చివరిగా ఆధార్ ధృవీకరణ పత్రం తీసుకుంటారని తెలిపారు. లబ్ధిదారులు తప్పని సరిగా వారి ఆధార్ కార్డును విద్యుత్ సర్వీస్ నెంబర్‌కు అనుసంధానం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఇ ఇంజనీర్ కావ్య కోరారు.

# కేసీఆర్ వేసేఅడుగు పీల్చేగాలి తెలంగాణ కోసమే

## -ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ జాతిపిత, ఉద్యమరథసారధి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వేసే అప్రతి అడుగు పీల్చే ప్రతిశ్వాస తెలంగాణ కోసమేనని భారాస ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ అన్నారు. శనివారం కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా జగదాంబ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 70కేజీల భారీ కేక్‌ను కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణాలను సైతం లెక్కచేకుండా అలుపెరగని పోరాటం చేసిన గొప్పవ్యక్తి కేసీఆర్ అన్నారు. పట్టువీడని విక్రమార్కుడిలా తెలంగాణ మొత్తాన్ని



ఏకతాటిపైకి తీసుకొచ్చి డిల్లీ దద్దరిల్లేలే ఉద్యమాన్ని ఉవ్వేత్తున తీసుకెళ్లిన వ్యక్తిగా ఎప్పటికీ తెలంగాణ ప్రజల్లో నిలిచిపోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా నడుంబిగించి రాష్ట్రాన్ని సిద్ధింపచేసిన వ్యక్తిగా కేసీఆర్ చరిత్రపుటల్లో నిలిచిపోతారన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న రథసారధి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను భాగస్వామ్యుడనైనందుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం ఇటీవల మృతిచెందిన చల్లసముద్రం రైతుబంధు కోఆర్డినేటర్ పెరుమాళ్ల కృష్ణయ్య కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.రంగనాథ్, దేవిలాల్ నాయక్, ఇల్లెందు వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి, సయ్యద్ ఆజామ్, యలమందల వీణ, తోట లలితాశారదా, సామల మాధవి రవితేజ, జేకే శ్రీను, సిలివేరి అనిత, కడగంచి పద్మ, సంద బిందు, చీమల సుజాత, గినానరపు జరిత, పాబోలు స్వాతి, వాంకుగోత్ తార, ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మెన్ బాస శ్రీనివాస్, పట్టణ కమిటీ నాయకులు పీవీ కృష్ణారావు, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేశ్, సత్తాల హరికృష్ణ, వీరస్వామి, సనా రాజేశ్; జబ్బర్, రాచపల్లి శ్రీను, చాంద్‌పాషా, పాలడుగు రాజశేఖర్, నెలి నిఖల్, తుంగపల్లి మహేశ్, వసంతరావు, రవికాంత్,, తుమ్మపల్లి మహశ్త్ర దాస్యం ప్రమోద్, సుభానగర్ సర్పంచ్ వల్లా మంగమ్మ, టేకులప్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రాద్, శీలం రమేశ్, ఖమ్మంపాటి రేణుక, యలమద్ది రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లను పరిశీలించిన డీఎస్పీ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు డివిజన్ పరిధిలోని గుండాల, ఆళ్లపల్లి, కొమరారం, ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లను ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను స్వయంగా పరిశీలించారు. శనివారం పోలీస్ స్టేషన్‌లను పరిశీలించడంతో పాటు అక్కడి సిబ్బందితో నేరుగా మాట్లాడారు. శాంతి భద్రతల రక్షణలో ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారెంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా పోలీస్ స్టేషన్‌లలోని వసతులను,



మౌళిక సదుపాయాలను, సమస్యలను అడిగితెలుసుకున్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కామేపల్లి,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో కామేపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణప్రసాద్ నాయక్, మండల నాయకులు అజ్మీర రాజునాయక్, బట్టు శంకర్ నాయక్, కొనకంచి శంకర్‌రావు, అజ్మీర బస్సీలు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కేసీఆర్‌కు జన్మధినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ హాయాంలో జరిగిన అభివృద్ధి చారిత్రాత్మకమైనదని అన్నారు. ఈ జన్మధిన వేడుకలలో ఆ పార్టీ నాయకులు కన్నమాల రాంబాబు, అజ్మీర కుమార్, మంచాల వెంకన్న, ఏనూటి రామనర్సయ్య, బి శంకర్, మోతిలాల్, బత్తుల వెంకటస్వామి, తాడేపల్లి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పాత మున్సిపల్ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్, కమీషనర్

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:



పాత మున్సిపాల్ కార్పొరేషన్ భవనాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి శనివారం పరిశీలించారు. భవనం శిధిలావస్థలో ఉండి, ఉపయోగంలో లేదని కలెక్టర్ అన్నారు. పెవిలియన్ గ్రౌండ్ వద్ద ఉన్న జిల్లా గ్రంధాలయం ఇటీవల కూలిపోగా, అట్టి ప్రదేశంలో నిర్మించనున్న నూతన భవన నమూనాను పరిశీలించారు. పాఠకులకు అన్ని వసతులతో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి ఎం.రాజేశ్వరి, గ్రంధాలయ కార్యదర్శి మంజువాణి, ఈఈ నాగేశేషు, డీఈ మాధవి, టిపిఓ సాయి, అధికారులు పాల్గొన్నారు.

## హక్కుల రక్షణకు ఐక్యంగా పోరాడుదాం -పమ్మి





ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:

మోడీని బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రం నుండి గద్దె దింపితేనే దేశానికి రక్షణ అని, మన సమస్యల పరిష్కారం కోసం, మన హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడుదామని వైఎస్సార్ కాలనీ టీఏటీయూ ఆటో యూనియన్ అడ్డా ప్రెసిడెంట్ పమ్మి రమేష్ పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగిన గ్రామీణ భారత్ బంద్, సమ్మెలో భాగంగా పాల్వంచ కృష్ణ సూచనల మేరకు ఖమ్మం పట్టణంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఏఐటియుసి, ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ మదీన్, సెక్రటరి కృష్ణారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 25 మంది దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:




ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో గణేష్ బోనాల నిలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి పాల్గొని 25 మంది దివ్యాంగులకు రూ.3లక్షలు విలువ చేసే వీల్ చైర్‌లను, ఎంబీబీఎస్ చదువుతున్న బీదా విద్యార్థికి రూ.లక్ష బట్టినేని ట్రస్ట్ వారు అందజేశారు. దివ్యాంగులకు, పేద విద్యార్థులకు, నిరుపేద మహిళలకు ఎన్నారై ఫౌండేషన్ వివిధ రకాల సేవలతో పాటు,జీవితాల్లో వెలుగుల నింపటం అభినందనీయమని మున్సిపల్ కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ బయ్యన బాబు,అధ్యక్షులు బోనాల రామకృష్ణ,ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వర రావు, 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, మిక్కిలినేని నరేంద్ర చౌదరి, బట్టినేని నాగ ప్రసాద్, కోశాదికారి పసుమర్తి రంగారావు, వాసిరెడ్డి అర్జునరావు, ముదాలగర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

## సేవాలాల్ మహరాజ్‌కు పూజలు చేస్తున్న జీఎం



ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రభాతవార్త17:

సింగరేణి అధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను జేకే కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ ఇల్లంద ఏరియా జీఎం జాన్‌ఆనంద్ సింగరేణిలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులందరికి సేవాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అనాడు ప్రజల మేలుకోసం సేవాల్ ఆనేక పోరాటాలుచేశారని ఈ సందర్భంగ గుర్తి చేసారు.ఈ కార్యక్రమంలోఎస్టీ ఆసోసియోషన్ ప్రదాన కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు,అధ్యక్షుడు వాంకుడోత్ కిషన్,కార్యరదర్శి ఈర్యానాయక్,కిషోర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్ కాలనీ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న జీఎం



ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త17:

జేకే కాలనీ సమీపంలోని సంజయ్ నగర్ నందు ఉన్న నంది మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను ఇల్లందు సింగరేణి ఏరియా జీఎంజాన్ ఆనంద్ శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగ వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ నెల 21,22వ తేదిల్లో ప్రధాన జాతర కార్యక్రమం నిర్వహిస్తామని జీఎంకు ఆలయ కమిటీవారు తెలిపారు.జాతరకు అవసరమైన ఏర్పాటు చేసినందుకు అయనకు ఆలయం కమిటీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయన వెంట అధికారులు మల్లారపు మల్లయ్య,రవికుమార్,సాయి స్వరూప్,వెంకటేశం,సుందర్,ఈర్య తదితరులు ఉన్నారు.

## జేకే కాలనీ క్రీడా మైదానాన్ని జీఎం తనిఖీ



ఇల్లందు,అర్బన్ ,ఫిబ్రవరి, ప్రబాతవార్త17:

జేకే కాలనీ క్రీడా మైదానాన్ని ఏరియా జీఎం జాన్ ఆనంద్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగ ఈక్రీడా మైదానంలో వాకింగ్ కోసం ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ను అయన పరిశీలించారు.ఈ ప్రాంతానికి వివిధ క్రీడల అండేదుకు,వాకింగ్ చేసేందుకు వచ్చే వారికి ఏలాంటి ఇబ్బందుల తలెత్తకుండాచూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.అయన వెంట అధికారులు రవికుమార్, అంజిరెడ్డి, వెంకటేశం,సాయిస్వరూప్,నజీర్ ఆహ్మద్ పాల్గొన్నారు.

# పిఇటి పోస్టుల భర్తీ చేయండి: సిఎంకు జారే వినతి



ఫిజికల్ డైరెక్టర్ల పదోన్నతుల గురించి, అనినన

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**
వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల గురించి తదితర ఉపాధ్యాయ ఖాళీల గురించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కి అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం వినతి పత్రం అందించారు. రాష్ట్ర వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి గౌడ్ లు పాఠశాలల్లో వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు లేక పోవడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై వివరించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన పాఠశాలల్లో, కళాశాలల్లో వ్యాయావ విద్య ఉపాధ్యాయులకు అప్‌గ్రేడ్ విషయం గురించి, అలాగే జూనియర్ కళాశాలల పాఠశాలల్లో పిఇటి పోస్టుల నియామకాలను గురించి సుదీర్ఘంగా గంటసేపు చర్చించడం జరిగిందన్నారు. గతంలో పిఇటిగా ఎంఎల్‌ఏ జారె ఆదినారాయణ చేశారని ఈ సందర్భంగా సిఎం గుర్తు చేశారన్నారు. గత 14 సంవత్సరాలుగా పిఇటిలకు స్కూకల్ అసిస్టెంట్లు గా ఎందుకు పదోన్నతులు కల్పించలేదన్నారు. కోర్టులో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరించి పిఇటి లకు పదోన్నతులు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఎంఎల్‌ఏ పేర్కొన్నారు. జూనియర్ కళాశాల పదోన్నతుల గురించి జివో ఎంఎస్ నంబర్ 79ని గత పాలకులు ఎందుకు రద్దు చేయాల్సి వచ్చిందనే విషయాన్ని ఆరాతీశారన్నారు. అప్పట్లో అన్యాయంగా రద్దుచేశారని తెలపడంతో సమ్యలకు పరిష్కారం ఆలోచిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కూడా పిఇటిలు లేరనే విషయాన్ని తెలియజేసి, భర్తీ చేయాలని కోరారు. మిగతా మౌలిక వసతుల కల్పన ,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను విద్యాశాఖ అధికారులతో చర్చించి ఈ డిఎస్సీ లోనే భర్తీ చేస్తామని సిఎం హామీ ఇచ్చారని ఎంఎల్‌ఏ పేర్కొన్నారు.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**
మార్చి 3వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి రాందాస్ నాయక్ సూచించారు. శనివారం మండల పరిధిలోని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిబ్బందికి పల్స్‌పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు తప్పకుండా అందజేయాలని, 100శాతం విజయవంతం అయ్యేందుకు గాను సిబ్బంది కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర తొలిముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ వ్యవస్థాపకులు కెసిఆర్ జన్మదిన వేడుకలను శనివారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో బిఆర్‌ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, వగ్గెల పూజ, భూక్యా ప్రసాదరావులు పాల్గొన్నారు.

### గుర్రాలచెరువులో...

మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర ంగా మాజీ సర్పంచ్ కలపాల దుర్గయ్య, బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు చుంద్రు సత్యనారాయణల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొట్లాడి తెలంగాణ సాధించిన ఘనుడు, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన మహనీయుడు కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్‌రెడ్డి, కలపాల సురేష్, వెంకటేశ్వరరావు, రాజు, రామారావు, పోలయ్య, రంగా, నాగయ్య, బాబు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుక





**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రామలు, అలంకరణలు, కుంకుమ పూజలు నిర్వహించారు. మద్యాహ్నం అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## పట్టాలేని రైతులకు రాయితీపై మొక్కల పంపిణీ



**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**
భూమి సాగులో ఉండి పట్టాలేని రైతులకు ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రాయితీపై మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. మండలంలోని నారంవారిగూడెం డివిజన్ కార్యాలయ ఆవరణలో డివిజనల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ ఆధ్వర్యంలో రైతు సంఘ నాయకుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డివిజనల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రాంత రైతుల అవసరాలు దృష్టిలో ఉంచుకొని పట్టాదార్ పాస్ పుస్తకం లేని రైతులకు కూడా మొక్కలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సాగుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని రెవెన్యూ కార్యాలయం నుండి పొందలు పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతుసంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట వార్త



## నాయుడుపేటలో కేసిఆర్ జన్మదిన వేడుకలు



**దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**
మండలంలోని మద్దులగూడెం గ్రామ పంచాయతీ నాయుడుపేట రింగ్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు నాయుడుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు దొడ్డా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో ఈ జన్మదినవేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.

## సమర్థ నాయకత్వానికి చిరునామా కెసిఆర్
### -మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**
సమర్థనాయకత్వానికి చిరునామా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం దమ్మపేటలో తెలంగాణ రాష్ట్ర తొలిముఖ్యమంత్రి, టిఆర్‌ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెచ్చా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమ కాలమైనా, పరిపాలన ప్రస్తానమైనా నిత్యం తెలంగాణనే శ్వాసించిన నాయకుడు కెసిఆర్ అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం ఢిల్లీ పెద్దలను ఎదురించి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సాధించారని ప్రజల శ్రేయస్సు కోరే ఏకైక నాయకుడు కెసిఆర్ అని ఆయన మరలా అధికారంలోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, బిఆర్‌ఎస్ నాయకులు దొడ్డ రమేష్, సోయం వీరభద్రం, అజయ్, యార్లగడ్డ బాబు, రావుల శ్రీను, జలగం వాసు, గాజుబోయిన ఏసు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, అబ్దుల్‌జిన్నా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్‌లకు నెలకు రూ.10వేలు ఇవ్వాలి

**దమ్మపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్‌లకు నెలకు రూ.10వేలు ఇచ్చి ఆదుకోవాలని ఎఐటియుసి జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఎఐటి యుసి అనుబంధ భారత ఆటో యూనియన్ సమావేశం సంకు రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న యార్లగడ్డ మాట్లాడుతూ ఆటోడ్రైవర్‌లపై ఆర్‌టిఒ, పోలీస్‌ల వేధింపులు అరికట్టాలని, ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఇన్సూరెన్స్ కింద రూ.15లక్షలు ఇవ్వాలని, నెలకు రూ.10వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం దమ్మపేట మండల భారత ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఇసర్ల శివ, వైస్ ప్రెసిడెంట్‌గా ముక్కు శ్రీరామమూర్తి, కోశాధికారిగా భాస్కర్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, పండూరి ప్రసాద్, హరి, ఎస్‌కె ఖాదర్, మౌలాలి, కాశి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## పర్సా ట్రస్ట్ చైర్మన్ పట్టాభి

కారేపల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):
విద్యార్థులు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడా సాంస్కృతిక వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలకు సహకరించిన దాతలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలకు స్థలం దానం చేసిన నీదునూరి నరేష్ దంపతులు రమేష్‌తో పాటు విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేసిన పర్సా పట్టాభి రామారావు, విజయలక్ష్మీ, మొరిశెట్టి వంకర్‌నారాయణ, సరోజిని, సురేష్ బూబ్, మంజుల దంపుతలను సన్మానించారు. ఈ సందర్భంగా పట్టాభి రామారావు మాట్లాడుతూ.... ప్రభుత్వాలు విద్యా, వైద్య రంగాలకు తక్కువ నిధులు కేటాయించడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,



ఉన్నతి కోసం నిధులు కేటాయింపు అధికంగా ఉండాలని కోరారు. అనంతరం ప్రభుత్వ కళాశాలకు ఈ ప్రాంతంలో మంచి పేరు ఉందని, ఉత్తమ ఫలితాలు అందిస్తున్న క్రమంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేసిన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా డా॥ విజయలక్ష్మీ మాట్లాడుతూ..... విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా నడుచుకుంటే ఉన్నత స్థానం పొందవచ్చు అన్నారు. అనంతరం విద్యా దశలో అల్లరి కూడా ఒక భాగమే అని అదే క్రమంలో చదువుపై శ్రద్ధ ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం సింహాచలం మాట్లాడుతూ.... ప్రభుత్వ కళాశాలలో 400మంది పైగా



విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. గత సంవత్సరం మొదటి సంవత్సరం 92పర్సంట్ 2వ సంవత్సరం 82శాతం ఫలితాలు వచ్చాయన్నారు. కళాశాలలోచదివిన విద్యార్థులు ఉన్నత చదువులు రాణిస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారం మరువలేనిదన్నారు. ఎల్లవేళలా తమకు అండదండగా నిలుస్తున్న దాతల స్ఫూర్తి మా కళాశాల విద్యార్థుల ఉన్నతికి నిదర్శనమన్నారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా స్టడీ అవర్స్ నిర్వహిస్తూ ప్రత్యేక శిక్షణ తరగతులు సమకూరుస్తున్నాయన్నారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

కారేపల్లి,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త):
సింగరేణి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శనివారం తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ జాతిపిత రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన కు కేక్ కటింగ్‌లో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. అనంతరం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందని కొనియాడారు. ఈ



సందర్భంగా కేసీఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. విద్య,, వైద్య, వ్యవసాయం ఇలా అనేక రంగాలలో దేశంలోనే అగ్ర ప్రధాన తెలంగాణ నిలిచిందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని, పట్టణాలు అభివృద్ది సాధించామన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న కుమారుడు రూపేష్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, కృష్ణారెడ్డి, అజ్మీర వీరన్న, అదేర్ల రాములు, షేక్ ముస్సీరుద్దీన్, పటేల్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మాజీ సర్పంచ్‌లు మాలోత్ కిషోర్, బానోత్ కుమార్, బానోత్ పద్మ మోహన్, యువజన నాయకులు బానోత్ కోటి, గుగులోత్ సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జాల సాంబ, బానోత్ భాస్కర్, వాంకుడోత్ నక్రు, అంగోత్ మత్రు, చెవుల చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

వైరా, ఫిబ్రవరి17,(ప్రభాతవార్త):
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు కోట్ల మంది కల సాకారం చేసిన కార్యసాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70 పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బానోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో వార్ రూమ్ నందు కేక్ కటింగ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, మరికంటి శివ, డాక్టర్ కాపా మురళీకృష్ణ,



కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కరకగూడెం,(ప్రభాతవార్త):



భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ సీఎం కె చంద్ర శేఖరరావు జన్మదిన వేడుకలను శనివారం కరక గూడెం బీఆర్ ఎస్‌పార్టీ కార్యా లయంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యంలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు.అనంతరం బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు..

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సైగా రాజేందర్

కరకగూడెం,(ప్రభాతవార్త):



కరకగూడెం మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా శనివారం రాజేందర్ బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఉన్న ఎస్సై రాజారాం బదిలీపై కారేపల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైగా ఉన్న ఏ రాజేందర్ బదిలీపై కరకగూడెం వచ్చారు. ..మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.




## ఎస్సైను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



కారేపల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):
సింగరేణి మండల ఎస్సై పుష్పాల రామారావు బదిలీపై వెలుతున్న సందర్భంగా శనివారం కారేపల్లి పోలీస్‌లు శాలువాతో సన్మానించి తను చేసిన సేవలకు కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల నేతలు అభినందించారు. ఈ సందర్భంగా కారేపల్లి మండలంలో ఎస్సై రామారావు చేసిన సేవా కార్యక్రమాలు గుర్తు చేస్తూ, తన విధులను నిర్వహిస్తూ లా అండ్ ఆర్డర్‌ను కాపాడుతూ.... తనదైన శైలిలో పనిచేస్తూ అందరివాడుగా ప్రజల్లో తను ముద్ర వేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు, గిరిజనులకు, ఆదివాసీలకు, వికలాంగులకు తన వంతు సహకారం, సేవలందిస్తూ ప్రజలు శభాష్ అని మన్ననలను పొందారు. భవిష్యత్తు ఉన్నత స్థాయిలో పదవులు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, రాజుద్దీన్, సురేందర్, మనియర్, పొక్కిలి శ్రీను, సన్నీ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా సంపత్ కుమార్

కారేపల్లి,ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):



సింగరేణి తహశీల్దార్‌గా సోనబోయిన సంపత్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన వంకాయల సురేష్కుమార్ బదిలీపై కూసుమంచి వెళ్లారు. ఈ నేపథ్యంలో కూసుమంచిలో తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న సంపత్‌కుమార్ సింగరేణి తహశీల్దార్‌గా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. కొద్ది నెలలే పనిచేసిన సురేష్‌కుమార్ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ఎన్నికల విధులు నిర్వహించుకుంటూనే విద్యార్థులకు ఇతరులకు సర్టిఫికెట్లు సకాలంలోనే అందజేశారు.

## నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం

వైరా, ఫిబ్రవరి17,(ప్రభాతవార్త):



స్థానిక వాణి విద్యాలయం విద్యార్థులైన 9వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులైన పాత పినపాక గ్రామానికి చెందిన గోవర్ధనం తపతి రమశ్రీ, వైరా ప్రాంతానికి చెందిన పోట్రు భవానికి పదో తరగతి బుక్స్ నిమిత్తం ప్రోత్సాహకంగా రూ.8వేలు ఆర్థిక సహాయాన్ని మేమున్నాం స్వచ్ఛంద సంస్థ వారు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కె.నాగరాజు, ఎస్.జయంత్ పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం

వైరా, ఫిబ్రవరి17,(ప్రభాతవార్త):



ఆర్థికంగా వెనుకబడిన వారికి లయన్స్‌క్లబ్ వైరా వారి ఆర్థిక సహకారాన్ని అందించడంలో భాగంగా వైరాకు చెందిన ఇంజనీరింగ్ చదువుకునే విద్యార్థి దివ్వెల భరద్వాజ్ రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ సహకారంతో అందజేస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 70 ఎకరాల్లో పొంగులేటి వారి వేడుకకు ఏర్పాట్లు పూర్తి

**- హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ, ఏసిపి, సిఐ**

**- హాజరు కానున్న పలువురు మంత్రులు, ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్రాల ప్రజలు హాజరు**

*కల్లూరు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త*





కల్లూరు పట్టణ పరిధిలోని ఎన్ఎస్పి క్రాస్ రోడ్డులోని తిరువూరు వెళ్ళే రహదారిలో పంచదార పరిశ్రమ వద్ద పొంగులేటి వారి ఇంట వివాహ రిసెప్షన్ వేడుకకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్రెడ్డి కుమారుని వివాహం ఫిబ్రవరి 14న దుబాయ్లో నిర్వహించగా 18వ తేదీ ఆదివారం రిసెప్షన్ వేడుక ఘనంగా, గొప్పగా జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 30 ఎకరాలలో పిఆర్ఎస్ రిసెప్షన్ ప్రాంగణం ఏర్పాటు చేశారు. రెండు లక్షల మందికి భోజన ఏర్పాట్లు అంచనా వేశారు. 50 ఎకరాలలో వాహన పార్కింగ్ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేడుకకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో పాటు ఉమ్మడి రాష్ట్ర ఎమ్మెల్యేలు, ప్రముఖులు హాజరై నూతన వధూవరులు ఆశీర్వదిస్తున్నట్లు తెలిపారు. హెలిప్యాడ్ స్థలాన్ని కల్లూరు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి, ఏసిపి రఘు, సిఐలు శనివారం పరిశీలించారు.

# ఘనంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

*పెనుబల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త*

మండల పరిధిలోని అడవిమల్లెల (లంకాసాగర్)లో గల శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రథసప్తమి పర్వదినం సందర్భంగా వేంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం శుక్రవారం







ఘనంగా నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయం నందు వేలాది మంది భక్తుల దర్శనార్థం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు. దర్శనం అనంతరం దేవాలయ ప్రాంగణం నందు ఉత్సవమూర్తుల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని వేలాది మంది భక్తులు తిలకించి, భక్తి పారవశ్యంతో ఆనందించారు. అనంతరం దేవాలయ ప్రాంగణం వద్ద వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉన్నతాధికారులు, తహశీల్దార్ దొడ్డా ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, అడవిమల్లెల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, అడవిమల్లెల సర్పంచ్ మండదపు అశోక్కుమార్తో పాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గ్లాసులు వితరణ



*కల్లూరు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రాగి జావ త్రాగుటకు గ్రామ పెద్దలు కొడిశాల కృష్ణ శనివారం స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని కృష్ణయ్యను అభినందించారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా కృష్ణయ్య ఆకాంక్షించారు.

# హాస్పిటల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన సండ్ర

*సత్తుపల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదిన వేడుకలను సత్తుపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రింగ్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ను సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆయన ముఖ్యమంత్రిగా చేసిన పదేళ్ల కాలంలో ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వై. శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పవన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె. రఫి, మల్లూరు



అంకం రాజు, బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్రావు, ఎస్. హరికృష్ణారెడ్డి, దొడ్డా ప్రసాద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకులో తక్కువ వడ్డీకే రుణాలు

*సత్తుపల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త:*



యూనియన్ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు అతి తక్కువ వడ్డీతో బంగారంపై, మరియు బిజినెస్ నిమిత్తం, ఎడ్యుకేషన్లకై అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వనున్నట్లు యూనియన్ బ్యాంక్ మేనేజర్లు నరేష్, శ్రీలక్ష్మీలు తెలిపారు. సత్తుపల్లిలోని యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం ఖాతాదారులకు సమావేశం ఏర్పాటు చేశారు. రిజర్వ్బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు సత్తుపల్లిలో 2 యూనియన్ బ్యాంకులు పని చేస్తున్నాయని, ఖాతాదారులు బ్యాంకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు సేవలు మరియు బ్యాంక్ పరంగా ఖాతాదారులకు అందిస్తున్న సేవలు బ్యాంకు ఎదుర్కొంటున్న మోసాలు గురించి ఖాతాదారులకు వారు వివరించారు. తక్కువ వడ్డీతో బంగారం, వ్యాపారం, విద్యపై తగిన పూచికత్తు ఉంటే త్వరగా రుణం మంజూరు చేస్తామని ఈ సందర్భంగా మేనేజర్లు నరేష్, శ్రీలక్ష్మీలు తెలిపారు. అనంతరం బ్యాంకు ఖాతాదరులను బ్యాంకు అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.




# థాయ్లాండ్లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



*పెనుబల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త*

కారణ జన్ముడు, ఉద్యమ నేత, తెలంగాణ జాతి పితామహుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను శనివారం పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో, అభిమానుల సమక్షంలో భారీ ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనగాల మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి ప్రాణాన్ని పణంగా పెట్టిన గొప్ప మహనుభావుడు అని కొనియాడారు. అలాంటి నాయకుడు తెలంగాణకు ఎల్లవేళలా అవసరమని, ఆయనతోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# వియం. బంజర్ రింగ్ సెంటర్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



*పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త*

తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన కారణ జన్ముడు, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్ళలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు 70వ జన్మదిన వేడుకలను శనివారం మండల పరిధిలోని వీయం. బంజర్ రింగ్ సెంటర్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్చేసి కేసీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తెలంగాణవాదులు తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడికి పరామర్శ



*తల్లాడ, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని శనివారం పలువురు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై హైద్రాబాద్లో చికిత్స పొంది, ఇంటికి వస్తుండగా తల్లాడలో ఆయన్ను మాజీ మార్కెట్కమిటీ చైర్మన్ దుందేటి వీరారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్న, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వ్యాపారి కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ చైర్మన్ వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, జర్నలిస్టులు ఎండి. బహదూర్, కాసర్ల సురేందర్రెడ్డి, గొడ్ల బాబు తదితరులు పరామర్శించారు.

# ఘనంగా కేసిఆర్ 70వ జన్మదినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ ఎస్ అధినేత కేసిఆర్ 70వ జన్మదినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్తడే కేక్‌ను జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ కట్ చేసారు. అందరికి ఆమె స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మండల బిఆర్ ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య

మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించిన ఉద్యమనేత కేసిఆర్ అని ఆయన



కొనియాడారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాల అమలుతో కేసిఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యంగా చేసిన ఘనత కేసిఆర్‌దేనని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రజల ఆత్మాభిమానంను చూరగొన్న మహోన్నత వ్యక్తి కేసిఆర్ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి-3 ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, ఎండి వాజిద్, ఎస్‌కే.హుస్సేన్, కాసాని నాగేశ్వరరావు, కాటూరి ప్రసాదు, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, బాజా నాగేశ్వరరావు, సాయిని సత్యనారాయణ, పిన్నబోయిన కోటేశ్వరరావు, కొండా కనకప్రసాదు, కుక్కల సామేలు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలుగా జ్యోతిబాయ్



*కామేపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో నంగారాబేరి లంబాడీ హక్కుల పోరాట సమితి సమావేశంను నిర్వహించారు. పాత కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ ఎన్నిక నిర్వహించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుశీలభాయ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న పథకాలు గిరిజనులకు సకాలంలో అందేలా ఎల్‌హెచ్‌పిఎస్ సంఘం సభ్యులు కృషి చేయాలని కోరారు. .సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలు జరుపుకోవడానికి ఒక్కొక్క జిల్లాకు రూ.5కోట్లు కేటాయించాలని, కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వంలో లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు.మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ధరావత్ జ్యోతిభాయ్‌ని నియమించారు.ఆమెకు నియామకపు పత్రాన్ని అందజేశారు. జ్యోతిభాయ్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.గతంలో మండలం మహిళా అధ్యక్షురాలుగా పనిచేస్తూ ప్రస్తుతం జిల్లా మహిళా విభాగంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ, రాష్ట్ర జిల్లాల, మండలాల కమిటీ సభ్యులకు ఆమె ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కెప్టెన్ బంజర యూత్ శ్రమదానం

*కామేపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామ పంచాయితీ పరిధిలో నిమ్మవాగు దగ్గర యూత్ ఆధ్వర్యంలో రోడ్డుకి అడ్డుగా ఉన్న చెట్లను ఇరువైపులా తొలగించారు .యువజనులు కుంజ పవన్, రవి, పగడయ్య, గలిగా లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గుంపెనపల్ల అనంతరాములు ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు.మాజీ సర్పంచ్ అనంతరాములు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శ్రమదానంలో పాల్గొన్నారు.అసౌకర్యంగా ఉన్న ముళ్ళ చెట్లు, పొదలను తొలగించారు. పదవిలో ఉన్నా లేకపోయినా సమాజ సేవ, గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని అనంతరాములు స్పష్టం చేశారు.

## విశ్వకర్మ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

*పినపాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల వారిని ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం మండల పరిధిలోని అర్హులైన అన్ని రకాల చేతివృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండలాధ్యక్షుడు దూళిపూడి శివప్రసాద్ కోరారు. దరఖాస్తుదారులు స్థానిక మీ సేవా కేంద్రంలో తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకంతో ఆన్‌లైన్ చేసుకోవాలని అన్నారు. చేతివృత్తిదారులకు చేయూతను ఇచ్చే లక్ష్యంతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న చివరి లబ్దిదారునికి సైతం అందేలా ఉండాలనే ఉద్దేశంతో ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. వ చేతివృత్తిదారులందరూ విశ్వకర్మ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


## దిన దిన విద్యా అభివృద్ధి విద్యార్థి వికాసాభివృద్ధి



*కామేపల్లి,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

దిన దినాభివృద్ధి విద్య వికాసానికి సూచిక అని ప్రతి సంవత్సరం తరగతి గది మారుతున్న కొద్ది విషయ సూచిక మారుతుంది. ఆ మార్పే మనోవిజ్ఞానాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా విద్యార్ధినుల విద్యాభివృదిదన వారి జీవన అభివృద్ధికి తోడ్పాటు కలుగుతుందని మాజీ సొసైటీ అధ్యక్షులు ఆదర్శ, రైతు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం పేర్కొన్నారు. కామేపల్లి మండల పరిధిలోని పాత లింగాల గ్రామంలో కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్ధుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు తరగతిలో కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటారని అది విజ్ఞానాన్ని పెంపొందింస్తుందని పేర్కొన్నారు. నేటి విద్యా భవిష్యత్ తరాలకు బాటలు వేస్తుందని అన్నారు. గొప్ప గొప్ప మేధావులుగా కవులుగా రాజకీయ నాయకుల ఉద్యోగస్తులుగా సిర్ధపడి మంచి జీవన విధానాన్ని కొనసాగిస్తారని తెలిపారు. విద్యార్షులు చదువును ఎప్పుడూ పక్కకు పెట్టకుండా నిరంతరం విజ్ఞానాన్ని సంపాధిస్తూ మంచి మార్కులు సంపాధించి కుటుంబ గౌరవాన్ని సమాజ గౌరవాన్ని నిలబెట్టాలని కోరారు. విద్యార్థుల మార్పు సమాజ మార్పుకు దారితీస్తుందని పేర్కొన్నారు. అనంతరం పీడీయాట్రిక్ డా॥ విద్యాసాగర్ విద్యార్థులకు అందించిన పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ వీడ్కోలు సమావేశంలో రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య, మండల విద్యాధికారి కె వెంకటేశ్వర్లు, మండల నోడల్ అధికారి నాగేశ్వరరావు, గురుకుల పాఠశాల కళాశాల ప్రత్యేక అధికారి చిలుక బత్తిని స్వాతి, అకౌంటెంట్ జ్యోతి, సిబ్బంది జ్యోతి, జమున, పార్వతి, శిరోమణి, కవిత, మంగ, పీఈటి అరుణ, ఏఎన్ఎం నాగేంద్ర, కంప్యూటర్ టీచర్ భద్రమ్మ, కళాశాల సిబ్బంది రమాదేవి, ఉమా, సులోచన, సాల్కు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి శ్రీనివాస్ ఆర్థిక సహాయం



*కామేపల్లి,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి అండగా కొరిపల్లి శ్రీనివాస్ శనివారం నిలిచారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సమస్యలతో సతమతమౌతున్న ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఇంటికి సరిపడా రేకులు ఇప్పించి ఆదుకోన్నారు. అనంతరం కొరిపల్లి వెంకయ్చ, వెంకటమ్మ వేద సంహిత కెవివివి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబాలకు సేవ చేయటం నాకు అధృష్టంగా భావిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ కొరిపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సగ్గుర్తి కోటేశ్వరరావు, నంద్రు వెంకన్న, బుట్టి శివ, పడిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*



రైతులకు అవసరమైన ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని ఆగ్రో రైతు సేవా కేంద్రం, వైష్ణవి ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్, జనరల్ మర్చంట్స్, అప్పలనర్సింహాపురంలోని సొసైటీ గోడౌన్, మూటాపురం లోని శ్రీవెంకటేశ్వర ఫెర్టిలైజర్స్, రిటైల్ దుకాణాలలోని ఎరువుల నిల్వలను ఆయన తనిఖీ చేసారు. ఎరువుల అమ్మకాలను ఇ-పివోఎస్ మిషన్, బిల్లుపుస్తకం, స్టాక్ రిజిష్టర్, గోడైన్ నిల్వలు సరిగా ఉన్నాయా లేదా అని సరి చూసుకోవాలని ఆయన చెప్పారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆయన చెప్పారు. అనంతరం స్ధానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఇవోలతో ఆయన సమావేశమై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. యాసంగి వరిలో ఉధృతమౌతున్న కాండం తొలిచే పురుగు విషయమై రైతులు యాజమాన్యం చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యకమంలో ,నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏఇవోలు పాల్గొన్నారు.

## ఎంపిడివోకు శుభాకాంక్షలు చెప్పిన బిఆర్ఎస్ నేతలు



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన మర్రి ఎర్రయ్యను శనివారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బిఆర్ ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కల్సి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిడివో మర్రి ఎర్రయ్యకు జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ పూలబొకేను అందచేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి-3 ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, ఎండి వాజిద్, ఎస్‌కే.హుస్సేన్, కాసాని నాగేశ్వరరావు, కాటూరి ప్రసాదు, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, బాజా నాగేశ్వరరావు, సాయిని సత్యనారాయణ, పిన్నబోయిన కోటేశ్వరరావు, కొండా కనకప్రసాదు, కుక్కల సామేలు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేతలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ 70వ జన్మదినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ కార్మిక విభాగం మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక కన్వీనర్ తెల్లగొర్ల చిన్న లింగస్వామి ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా బర్తడేకేక్‌ను వారు కట్ చేసారు. వివిద ప్రభుత్వ పాటశాలల విద్యార్థులకు, ప్రభుత్వ కార్యాయాలలో పని చేసే అధికారులు, ఉద్యోగులకు వారు స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కందిమళ్ళ శివప్రసాదు, ఖాసీం సాహెబ్, చిలకల భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెకప్ సజావుగా పూర్తి

**ఈవీఎం, వివిప్యాట్ గోడౌన్ పరిశీలన**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్**



**ఖమ్మం,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ః**

జిల్లాలో ఈవిఎంల ఫస్ట్ లెవల్ చెకఫ్ సజావుగా జరిగినట్లు జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్‌ను సందర్శించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఫస్ట్ లెవల్ చెకప్‌లో తిరస్కరణకు గురైన ఈవిఎంల మరమ్మత్తులకు కంపెనీకి ఎస్కార్ట్ భద్రతతో తరలించారు. తిరస్కరణకు గురైన ఈవిఎంలు కంపెనీకి వెళ్ళు వరకు మార్గమధ్యలో ఎక్కడా వాహనాలు ఆపకూడదని బాధ్యులతో కలెక్టర్ తెలిపారు. అనంతరం గోడౌన్‌లో ఫస్ట్ లెవల్ చెకప్ అనంతరం భద్రపరచిన ఈవిఎం, వివిప్యాట్ల గదుల తాళాలు, సీళ్ళను కలెక్టర్ పరిశీలించారు. సీసీటీవీ కెమెరాలు నిరంతరం పరిశీలించాలన్నారు. భద్రతా సిబ్బందికి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, టాయిలెట్, వసతుల గురించి అడిగారు. భద్రతాపరంగా ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ హుస్సెన్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమలరావు, బీజేపీ పార్టీ ప్రతినిధి జీఎస్ఆర్ఏ, విద్యాసాగర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సింగు రాజయ్య, టీడీపీ పార్టీ ప్రతినిధి పాలడుగు టీఆర్ కృష్ణప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# 400 కేజీల గంజాయి పట్టివేత





**- పోలీసుల అదుపులో ఎనిమిది నింధితులు**

**- ప్రైవేట్ ట్రావెల్స్‌పై దృష్టిసారిస్తాం**

**- ప్రయాణీకులను చెక్ చేయకుండా ఎక్కించుకోవద్దు**

**- గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు సహకరించండి**

**- విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 17 – ప్రభాతవార్త:**

ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా తరలిస్తున్న గంజాయిని భద్రాచలం టౌన్ పోలీసులు పట్టుకున్నారు. సుమారు 400 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రైవేట్ ట్రావెల్స్‌పై దృష్టిసారిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెలర్స్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎవరైతే తమ వాహనంలో ఎక్కుతున్నారో వారిని చెక్ చేసిన తర్వాతనే ఎక్కించుకోవాలని, అనుమానాస్పదంగా ఎవరైనా వస్తువు తీసుకొచ్చి పెట్టినప్పుడు లోకల్ పోలీసులకు సమాచారం ఇచ్చి చెక్ చేయించుకోవాలని అన్నారు. లేనియెడల ఇలాంటి పరిస్థితుల్లో దొరికితే అందులో మీ ప్రమేయం ఉందని భావించి విచారణ చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. గూడ్స్ ట్రాన్స్‌పోర్‌లలో వచ్చేవి తెలియకుండా పోతుందని, ఎక్కువగా గంజాయిని ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్‌ల ద్వారా తరలిపోతుందని, పోలీసులకు ట్రాన్స్‌పోర్టర్లు సహకరించాలని అన్నారు. స్టేషన్ల వారీగా ఖాళీ ప్రదేశాల్లో మద్యం, గంజాయి సేవిస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నామని, ఆ ప్రదేశాలపై కూడా రెగ్యులర్‌గా ఫోకస్ పెట్టి చేదిస్తున్నామన్నారు. స్థానికులు ఎవరెవరు గంజాయిని రవాణా చేస్తున్నారనే విషయాలపై విచారణ చేస్తున్నాం.

భద్రాచలం టౌన్ ఎస్సై పీవీఎన్ రావు తన సిబ్బందితో శనివారం ఉదయం 4.15 గంటల సమయంలో ఒడిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ఒక ప్రైవేట్ ట్రావెల్స్‌కి చెందిన బస్సును ఆపి తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి పోలీసులను చూసి కంగారుపడుతూ భయంతో బస్సులో నుంచి కిందకు దిగడానికి ప్రయత్నిస్తుండగా వెంటనే పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నింధితులతో పాటు బస్‌లోనే ఉన్న ఏడుగురు అతని సమీప బందువులు కలిసి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ నిషేదిత గంజాయిని కలిమెల, మల్కానగిరి, ఒడిస్సా రాష్ట్రం నుంచి కోలోనంద్ అలియాస్ బుజ్జి, బాల్‌రెడ్డిల నుంచి సుమారు 4 క్వింటాళ్ల గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ గంజాయిని ప్లాస్టిక్ ట్రేల అడుగు భాగంలో, డోర్ మ్యాట్‌ల మధ్య భాగంన కత్తిరించి వాటిని ఒక దాని మీద మరొకటి పేర్చారు. వాటి మధ్య భాగాలలో వారు కొనుగోలు చేసిన గంజాయి ప్యాకెట్లను ఎవరు కనిపెట్టకుండా దాచిపెట్టే సాధారణ ప్రయాణీకులు లాగా బస్సు సిబ్బందిని, తోటి ప్రయాణీకులను నమ్మించి ప్లాస్టిక్, డోర్ మ్యాట్‌లు అమ్మే వాళ్లలా నటిస్తూ అక్రమంగా గంజాయిని హైదరాబాద్‌కు తరలించి అక్కడ అధిక ధరకు అవసరం ఉన్న వ్యక్తులకు అమ్మే ఉద్దేశంతో వెళ్తుండగా భద్రాచలం టౌన్ పోలీసు సదరు వ్యక్తులను అరెస్టు చేశారు. మార్కెట్‌లో పట్టుబడిన గంజాయి విలువ రూ.కోటి ఉంటుందని చెప్పారు. పట్టుబడిన వారిలో హర్యానా రాష్ట్రం పానిపట్ జిల్లాకు చెందిన జల్జీత్, రవిదాస్, సూరజ్ బాన్, గీన్న, తక్‌దిర్, రాంమోహర్, బజాని, రాజ్‌పతిలను అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో చదివే పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారిపై దృష్టి సారించాలని, యువత మత్తు పదార్థాలను వినియోగించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఎవరైనా మత్తు పదార్థాలను తీసుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, భద్రాచలం సీఐ రాయల వెంకటేశ్వర్లు, సీసీఎస్ సత్యనారాయణ, ఎస్సై ప్రవీణ్, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# శ్రీరాంపూర్ ఓసీని పరిశీలించిన కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి

**కొత్తగూడెం, ఫిబ్రవరి 17 – ప్రభాతవార్త:**



శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ ఓసీ ప్రాంగణంలో కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి అమ్రిత్‌లాల్ మీనా, సంస్థ సీఎండీ బలరాం నాయక్, సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్యలు పరిశీలించారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి, జీఎం కో ఆరినడనేషన్ సురేష్ వారి వెంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎకో పార్కు పనులను ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం ఉపరితల గని ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సింగరేణి ఎకో పార్కు పులను ప్రారంభించారు. సంస్థపై ఆధారపడి చాలా మంది నిర్వహిస్తున్నారని, ఆహ్లాదాన్ని పంచేందుకు సింగరేణి ఏర్పాటు చేసిన పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని, కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనా అన్నారు. ఉదయం, సాయంత్రం వ్యాయామాలు చేసుకునేందుకు పార్కులు అన్ని ఏర్పాట్లు చేస్తారని అన్నారు. వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న పని ప్రదేశాలను పరిశీలించారు.

